RAJA SNOW
రాజా
టాల్కమ్ పౌడరు

ఉదయం **
PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

విజయవాడ
బుధవారం
7—5—1980
ANDHRAPATRIKA
Regd H/VJ No.49

సంపుటం : 67
సంచిక : 36
పుటలు : 6
వెల : 35 పైసలు

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

Does it matter where you buy your Diamonds?
It certainly does. Quality and Value are on firm foundation when you buy at
భాపాలాల్ & కం. నగలు చేయువారు
రత్నా బజార్, మద్రాసు-600003

కొన్ని రంగాలలో వత్తిడి నివారణకు 80-81 కేంద్రప్రణాళిక కేటాయింపు పెంపు

గ్రామీణ నీటిసరఫరా, వ్యవసాయం, విద్య, మొదలైన రంగాలకు ఇతోధిక పెట్టుబడి

న్యూఢిల్లీ, మే 6 : 1980—81సంవత్సరం కేంద్ర ప్రణాళికకు తాత్కాలిక బడ్జెట్‌లో కేటాయించిన రు. 6372 కోట్లకు మించి కేటాయింపులు జరుగుతాయి.

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ అధ్యక్షతన నేడు ఇక్కడ జరిగిన ప్రణాళికా సంఘం సమగ్ర సమావేశం ఈ ప్రతిపాదనను ఆమోదించింది.

వార్షిక ప్రణాళికకు భరారూ ఎంత మొత్తం కేటాయించేదీ వచ్చే నెలలో మామూలు బడ్జెట్ ప్రతిపాదించబడిన తరువాతమాత్రమే తెలుస్తుందిగాని ఆ మొత్తం తాత్కాలిక బడ్జెట్‌లో కేటాయించబడినదాని కంటే చాలా ఎక్కువగా ఉంటుందనిప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. ఎం ఎస్. స్వామినాథన్ సూచించారు.

ఆర్థిక వ్యవస్థలో కొన్ని రంగాలపై వత్తిడి తగ్గించవానికే కేటాయింపును పెంచాలని సంకల్పించడం జరిగిందని ఆయన పత్రికా విలేఖరులకు తెలియచేశారు.

వ్యవసాయానికి ప్రధానంగా దేశంలో కొరతను నివారించేందుకు మూడెగింజల ఉత్పత్తికి, గ్రామీణ మంచినీటి సరఫరా కార్యక్రమానికి, రైల్వేలు, విద్య, కుటుంబ నియంత్రణ, పరిశ్రమలు, పౌర విమానయానం, విజ్ఞానశాస్త్ర, సాంకేతిక రంగాలకు పెట్టుబడులను అధికం చేస్తున్నారు.

గ్రామీణ ఉపాధి పథకంలో భాగంగా ఎనికోసం ఆహార కార్యక్రమాన్ని ఐదు ఏళ్ళూ కొనసాగే ప్రాజెక్టుగా రూపొందిస్తున్నారు. 1980—81లో గిరిజన సంక్షేమం కోసం ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాలకు ఈ కార్యక్రమాన్ని విస్తరించేస్తుంది. మంచి నీటి సరఫరా పథకాలకు రాష్ట్ర ప్రణాళికలలో రు. 195 కోట్లు ప్రత్యేకించారు. మామూలు బడ్జెట్ ప్రతిపాదన తరువాతగాని ఈ కార్యక్రమానికి కేంద్రం పెట్టుబడి పరిమాణం తెలియదు. మంచినీటి సరఫరా చేయడానికి సగటున ప్రతి వ్యక్తికోసరం చేయవలసివచ్చే ఖర్చు కర్ణాటకలో రు. 39లు కాగా, పంజాబ్‌లో రు. 441లు, అరుణాచల్‌ప్రదేశ్‌లో రు 700లకు పైగా ఖర్చు చేయవలసి వస్తుందని అంచనా వేయబడినట్లు డా. స్వామినాథన్ చెప్పారు.

ఫరక్కాబరాజుకి నీటికోత నివారణ చర్యలకు అదనపు కేటాయింపులు జరుగుతాయి. మిగులు నీరు లభ్యమైన సందర్భాలలో నదులను కలిపేందుకు చిన్న స్థాయిలో ఒక ప్రాజెక్టును అమలు జరపడానికి కూడా కేటాయింపులు చేస్తున్నారు.

గ్రామీణ మంచినీటి సరఫరా పథకాలు పాడుపడకుండా కాపాడడానికి ఎక్కువ పెట్టుబడులు పెట్టడమేగాక ఆ పథకాలను నిర్వహించడానికి కావలసిన సిబ్బందిని కూడా ప్రణాళిక అందించాలి. మంచినీటి సమస్య క్లిష్టంగా ఉన్న రెండు లక్షలకుపైగా గ్రామాలలో ఇంతవరకు 58 వేల గ్రామాలను ఈ కార్యక్రమం క్రింద కు తీసుకురావడం జరిగింది. 1980—81 ప్రణాళిక మరో 35వేల గ్రామాలకు ఈ కార్యక్రమాన్ని విస్తరించేస్తుంది. మంచి నీటి సరఫరా పథకాలకు రాష్ట్ర ప్రణాళికలలో రు. 195 కోట్లు ప్రత్యేకించారు. మామూలు బడ్జెట్ ప్రతిపాదన తరువాతగాని ఈ కార్యక్రమానికి కేంద్రం పెట్టుబడి పరిమాణం తెలియదు. మంచినీటి సరఫరా చేయడానికి సగటున ప్రతి వ్యక్తికోసరం చేయవలసివచ్చే ఖర్చు కర్ణాటకలో రు. 39లు కాగా, పంజాబ్‌లో రు. 441లు, అరుణాచల్‌ప్రదేశ్‌లో రు 700లకు పైగా ఖర్చు చేయవలసి వస్తుందని అంచనా వేయబడినట్లు డా. స్వామినాథన్ చెప్పారు.

పునర్వ్యవస్థీకరించబడిన ప్రణాళికా సంఘం సమావేశం కావడం ఇది రెండవసారి. ఏప్రిల్ 21వ తేదీన జరిగిన ప్రథమ సమావేశం ఆరవ ప్రణాళిక [1980—85] స్థూల స్వరూపం గూర్చి, ప్రధాన విదేశ సమస్యలను గూర్చి చర్చించింది.

దరిమిలా అర్థికమంత్రులు, బొగ్గు, లిగ్నైట్, విద్యుచ్ఛక్తి, వ్యవసాయ రంగాలకూ సంబంధించి పెక్కు పరిశీలక బృందాలు ఏర్పాటు చేయబడ్డాయి.

—o—

టిటో అంత్యక్రియలకు బ్రెజ్‌నెవ్ హాజరు

బెల్‌గ్రేడ్, మే 6 : గురువారంనాడు బెల్‌గ్రేడ్‌లో జరిగే టిటో అంత్య క్రియలకు హాజరయ్యే సోవియట్ ప్రతినిధి వర్గానికి సోవియట్ అధ్యక్షుడు లెయోనిడ్ బ్రెజ్‌నెవ్ నాయకత్వం వహిస్తారని, యుగోస్లావియా ప్రభుత్వం నేడు ప్రకటించింది.

సోవియట్ ప్రతినిధి వర్గంలో ఎవరెవరు ఉంటారోమాత్రం ఇంకా తెలియ జేయలేదు.



బ్రిటిష్ కమాండోలచే లండన్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం విముక్తి

ముగ్గురు దుండగుల వధ: బందీలు సురక్షితం

లండన్, మే 6 : లండన్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం ఆరు రోజుల దిగ్బంధం నుంచి నిన్న విముక్తమైంది. నిన్న రాత్రి ఈ రాయబార కార్యాలయంలో పేలుళ్ళు, తుపాకి కాలులు, రక్తపాతం జరిగింది.

బందీలుగా ఉన్న 20 మంది ఇరానియన్లలో ఒకరు దుండగుల కాల్పులలో మరణించారు. మిగతా 19 మంది సురక్షితంగానే ఉన్నారు.

రాయబార కార్యాలయాన్ని వశపరచుకున్న ముగ్గురు సాయుధ దుండగులు, సోరాబాలో మరణించారు.

బ్రిటిష్ ప్రత్యేక పోలీసుదళం ఈ రాయబార కార్యాలయాన్ని దుండగుల బారి నుండి విముక్తి చేసాయి.

ముగ్గురు సాయుధ దుండగులు ఇరాన్ బందీల దాడి చేసినప్పుడు ఒకరు గాయపడ్డారు. గాయపడిన వ్యక్తిని కిటికీలోనుంచి క్రిందకు పడద్రోసారు. అతడు కొద్ది సేపటికి మరణించాడు.

ఇరాన్ రాయబార కార్యాలయం గత బుధవారంనాడు ముగ్గురు సాయుధ దుండగులచే వశపరచుకోబడింది. బ్రిటిష్ పోలీసులకు విమానదళానికి చెందిన కమాండోల బృందం తోడ్పడింది.

రాయబార కార్యాలయంపై అంతస్తులలోని మంటలను అగ్నిమాపకదళం వారు అదుపులోకి తెచ్చారు. రెండు సార్లు సంభవించిన పెద్ద పేలుళ్ళకు భవనం కదిలిపోయింది.

ఇరాన్‌లోని 91 మంది రాజకీయ ఖైదీలను విడుదల చేయించడం కోసం ముగ్గురు సాయుధ వ్యక్తులు గత బుధవారం నాడు ఈ రాయబార కార్యాలయంపై మెరుపు దాడి చేసి స్వాధీన పరచుకున్నారు. వీరి షరతును ఇరాన్ ప్రభుత్వం నిరాకరించింది.

తమ షరతులను ఆమోదించకపోతే ప్రతి అరగంటకు ఒక బందీ చొప్పున కాల్చి చేస్తామని దుండగులు ప్రకటించగానే బ్రిటిష్ ప్రభుత్వం రాయబార కార్యాలయంపై దాడి చేసి బందీలను విడిపించవలసిందిగా బ్రిటిష్ కమాండో దళానికి ఆదేశాలు పంపింది.

ఇరాన్ కృతజ్ఞతలు

లండన్‌లకిని తమ రాయబార కార్యాలయాన్ని విముక్తి చేసినందుకు ఇరాన్ ప్రభుత్వం బ్రిటిష్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపింది.

ఈమేరకు ఇరాన్ అధ్యక్షుడు బనీసదర్, బ్రిటిష్ ప్రధాని మార్గరెట్ థాచర్‌కు టెలిగ్రాం పంపారు.

బ్రిటిష్ కమాండోల దాడి వివరాలు

నిన్నరాత్రి లండన్‌లోని ఇరాన్‌రాయబార కార్యాలయంపై బ్రిటిష్ కమాండోలు జరిపిన దాడిలో మొత్తం అదుగురు సాయుధ దుండగులలోను నలుగురు మరణించగా, ఇద్దరు పట్టుబడ్డారు.

ఈ రాయబార కార్యాలయం 19 తేదీ

(మిగతా 6 వ పేజీలో)

విజయవాడ ఉష్ణోగ్రత

విజయవాడ, మే 6:

విజయవాడలో నేటి గరిష్ఠ ఉష్ణోగ్రత 109 4 ఫారన్ హీట్ డిగ్రీలు గుంటూరులో నేడు అత్యధిక గరిష్ఠ ఉష్ణోగ్రత 112 00 డిగ్రీల ఫారన్ హీట్.

ఏలూరులో నేడు అత్యధిక గరిష్ఠ ఉష్ణోగ్రత 105 00 డిగ్రీల ఫారన్ హీట్.

అస్సాంలో విదేశీయుల ప్రవేశం నిరోధానికి గట్టి చర్యలు: సరీన్ వివరణ

న్యూఢిల్లీ, మే 6: అస్సాంలోకి విదేశీయులు సరి మార్గాల గుండా అక్రమంగా ప్రవేశించటం నిరోధించటానికి ఏర్పాట్లను పటిష్టం చేయుటకు భారత ప్రభుత్వం నిర్ణయించింది.

సరిహద్దు కాకీలు మరింత పటిష్టం గావించబడుతున్నవి. నదుల సరిహద్దుల వద్ద వినియోగించబడుటకు తక్షణం 6 మరపడవలు వంపించబడుతున్నవి.

ఈ విషయం నేడిక్కడ అస్సాం గవర్నరు సలహాదారైన శ్రీ హెచ్. పి. సరీన్ తెలియచేశారు.

నేటిరాత్రి ఆకాశవాణిలో స్పాట్‌లైట్ కార్యక్రమంలో ప్రసారం చేయబడిన ఇంటర్వ్యూలో, విదేశీయులు ఇంకా అస్సాంలోకి ప్రవేశించటాన్ని నిరోధించటానికి ప్రస్తుతం పున్న ఆటంకాలలో ఒకటి, నదీమార్గాల ద్వారా విదేశీయులు రాకుండా నిరోధించేందుకు తగిన కట్టుదిట్టమైన ఏర్పాట్లు లేక పోవటమే అని ఆయన అంగీకరించారు.

అస్సాంలో ప్రస్తుత ఆందోళనలోని ఆశయాన్ని ఎవరూ తప్పు అని అనరనీ, అయితే విదేశీయుల సమస్య గురించి వ్యవహరించుటలో పున్న పరిపాలనా నిర్వహణ సంబంధమైన ఇబ్బందులను అధిగమించుటకు, కొంత వ్యవధానం అవసరం అవుతుందనీ శ్రీ సరీన్ వివరించారు.

వ్యక్తిగతంగా అస్సాంలో విదేశీయులు వుండరాదనేది, నా లభిషతం. అయితే యీ విషయంలో అనేక పరిపాలనా నిర్వహణ సంబంధమైన అడ్డంకులు వున్నాయి. భారత ప్రభుత్వం, అస్సాం పరిపాలనా నిర్వహణ వ్యవస్థ కూడా ఒకే ఆశయ సాధనకు కలిసి కృషి చేస్తున్నదనే సంగతి గురించి ప్రజలకు నమ్మకం కల్గించటం పై కూడా యిది ఆధారపడి ఉంటుంది.

శ్రీ సరీన్ గత రెండు రోజుల్లో ప్రధాన మంత్రితోనూ, దేశీయాంగమంత్రితోనూ

(మిగతా 2 వ పేజీలో)

'ఏం గురూ, గడ్డం పెంచుతున్నావు? రాజనారాయణ పార్టీలో చేరావా?'

శ్రీమతి గాంధీ విమాన బిర్బుల కేసు కొట్టివేత

న్యూఢిల్లీ, మే 6 : 1977లో ఎన్నికల ప్రచార అవసరాల కోసం హైదరాబాదులో విమానాలను ఉపయోగించినందుకు శ్రీమతి ఇందిరా గాంధీ నుంచి పడమటి లక్షల రూపాయలు వసూలు చేయవానికి దాఖలయిన దావా కేసు సంహరించబడినదిగా పరిగణించి ఢిల్లీ హైకోర్టు నేడు కొట్టివేసింది.

ప్రభుత్వానికి ఆ డబ్బు చెల్లించబడిందని లండువల్ల దావాను ఉపసంహరించడానికి అనుమతించవలసిందని, కేంద్ర ప్రధాన న్యాయవాది శ్రీ డి. పి. వాధ్వా ప్రతిపాదించగా అనంతరం న్యాయమూర్తి శ్రీ ఎస్. గజేంద్ర రావాదు కొట్టివేశారు.

పెక్కుసార్లు కోరబడ్డాక ఆ డబ్బు చెల్లించబడలేదని, రక్షణ మంత్రిత్వ శాఖ కార్యదర్శి ద్వారా శ్రీమతి గాంధీ పై దావా చేయబడిన కోర్టు పేర్కొనబడింది.

1977 ఫిబ్రవరి 17, మార్చి 18 లోపల శ్రీమతి గాంధీ, ఆమె వెంట ప్రయాణించిన అధికారులకు ప్రయాణ రుసుము క్రింద 11,77 లక్షల రూపాయలు, దాని పైన ఎడ్డీ చెల్లించబడాలని ఆ కేసులో తెలియచేయడం జరిగింది.

ఈ డబ్బును చెల్లించే బాధ్యత వ్యక్తిగతంగా శ్రీమతి గాంధీదేనని పేర్కొంటూ మధ్యంతర ప్రభుత్వం కిందటి సంవత్సరం డిసెంబర్‌లో ఈ రెండు దావాలు చేసింది.

బాబా హత్యకేసు

రంజిత్‌సింగ్ సహచరుని గుర్తింపు: సి.బి.ఐ.వర్గాలవెల్లడి

న్యూఢిల్లీ, మే 6 : నిరంకారీల అధినేత బాబా గురుబచన్‌సింగ్, అయన అంగరక్షకుల హత్య కేసులో ప్రధాన నిందితుడయిన రంజిత్‌సింగ్ పేరు హత్య జరిగిన ఏప్రిల్ 14వ తేదీరాత్రి ఉండిన వ్యక్తి ఎవరో గుర్తించడం జరిగిందని సి. బి. ఐ. అధికారులు నిన్న తెలిపారు.

ఆ వ్యక్తి పేరులో 'ఎస్' తెలియుతున్నదని తెలియజేసినవారిని గురించి, దర్యాప్తు ఈ దశలో ఉండగా చెప్పడం తమకు యిష్టం లేదని సి.బి.ఐ. వర్గాల వారు అన్నారు.

బాబా గురుబచన్‌సింగ్, ఆయన అంగరక్షకుడు ప్రతాప్ సింగ్ హత్యచేయబడిన తర్వాత నిరంకారీ భవన్‌నుంచి యిద్దరు వ్యక్తులు పారిపోతూండగా కొందరు చూశారు.

ఇరవయ్య అయిదు సంవత్సరాలు వయసు గల ఎడ్లంగి రంజిత్‌సింగ్‌యొక్క ఆ ఎస్ పదాన్ని పేరు, రూపురేఖలకు సంబంధించిన సమాచారం తాము సంపాదించామని సి.బి.ఐ. వర్గాల వారు అన్నారు.

ఆ వ్యక్తి పూర్వాపరాలు, అతడు దాగుకొని ఉండే మీద్దు స్థలాలను వారు పరిశీలిస్తున్నారు.

జూన్ 8 న జనతా రాష్ట్రస్థాయి సదస్సు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, మే 6 : జనతా పార్టీ రాష్ట్ర స్థాయి సదస్సు జూన్ 8వ తేదీన ఇక్కడి రామ్‌కోటిలోని కిన్ ఫిషర్ ప్రాంగణంలో జరుగుతుందని రాష్ట్ర జనతా పార్టీ అధ్యక్షులు శ్రీ పి. బాబుల్‌రెడ్డి ప్రకటించారు.

ఈ సదస్సుకు పార్టీ అగ్ర నాయకులు శ్రీ చంద్రశేఖర్, శ్రీ మధూ దండావతే, డాక్టర్ సుబ్రహ్మణ్యస్వామి హాజరు కాగలరని చెప్పారు.

రాష్ట్ర స్థాయి సదస్సును నిర్వహించేందుకు, ఎం. జగన్మోహనాంధ్ర, ఎం కిషన్ రావు, జాఫా మెహిద్దీన్, ముంతాజ్ సాస్పిన్, ప్రభాకర్‌రెడ్డి, ఎస్. మాధవరావు, వై. రంగనాయకులుగార్ల లో ఒక సంఘం ఏర్పాటయింది. జనతా పార్టీ జిల్లా స్థాయి సంఘాలను కార్యోన్ముఖులను చేసేందుకు నాలుగు బృందాలు రాష్ట్రంలో నర్యటిస్తాయి.

శ్రీయుతులు కె. రంగదాసు, ఎం. జగన్మోహన్‌రెడ్డి, వై. రంగనాయకులు, ఎం. శ్రీధర్‌రెడ్డి మే నెల 20న నిజామాబాద్, 21న మెదక్, 23న చేవెళ్ళ, వికారాబాద్, 24 , 25 తేదీలలో మహబూబ్‌నగర్, 26న నల్గొండలలో పర్యటిస్తారు.

శ్రీయుతులు మీర్ అహ్మద్ అలీఖాన్, ఎస్. నరసింహారెడ్డి, ఎం. జిన్‌లు మే నెల 20, 21 తేదీలలో కరీంనగర్, 22, 23 తేదీలలో ఆదిలాబాద్, 24 , 25 తేదీలలో వరంగల్ జిల్లాలలో పర్యటిస్తారు.

శ్రీయుతులు జి. సి. కొండయ్య ఒబిరామ్‌రెడ్డి, ఆనెం భక్త వత్సలరెడ్డి, కె. ఎం ఖాన్, రామచంద్రరావులు ఈ నెల 12నుండి 15 వరకు వరుసగా చిత్తూరు, కడప, అనంతపురం, కర్నూలు జిల్లాలలోనూ, 20, 21 తేదీలలో ఒంగోలు, నెల్లూరు జిల్లాలలోను పర్యటిస్తారు

శ్రీయుతులు ఎస్. జైపాల్‌రెడ్డి, జడ్డి రంగారావు, కొమ్మారెడ్డి సూర్యనారాయణ, అజితరేజమాలీ, కె. అడప్పా, జి. సి. కొండయ్య ఈ నెల 17 నుంచి 22 వరకు వరుసగా గుంటూరు, కృష్ణా, పశ్చిమగోదావరి, తూర్పు గోదావరి, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో పర్యటిస్తారు.

జాతీయ సమైక్యత. లౌకికవాదం. గాంధేయ సోషలిజాలకు భారతీయ జనతా కట్టుబాటు

న్యూఢిల్లీ , మే 6 జాతీయత, జాతీయ సమైక్యత, ప్రజాస్వామ్యం నైతిక విలువలపై ఆధారపడిన గణతంత్ర లౌకిక వాదం,గాంధేయ సోషలిజం, మూల్యాధారిత—రాజకీయాలు. ఈ లక్ష్యాలు సాధించటానికి భారతీయ జనతా పార్టీ కట్టుబడ్డమైయున్నదని నేడు పార్టీ అధ్యక్షులు శ్రీ అటల్‌బిహారీ వాజిపేయి విడుదల చేసిన పార్టీ విధాన ప్రకటనలో స్పష్టం చేయబడింది.

మూల్యాధారిత రాజకీయాలంటే— పేదరికంగాని, ఒకరినొకరు దోచుకోవడం అనేదిగాని లేని స్థితి అని అందు వివరించబడింది. నిర్ణీత విలువలు సంప్రదాయాల ద్వారా సాధిస్తే, అర్థిక దివాలా నిర్వహింపబడాలి. వాని అతిక్రమిస్తే సాంఘికకార్యకలాపాలు, చట్టాలను విధించటం జరుగుతుందని అందు వివరించబడింది.

భారతీయ జనతా పార్టీ ఈ ఐదు సూత్రాలకు కట్టుబడ్డదై ఉన్నదని, ప్రధాన జాతీయ సమస్యల ప్రాతిపదికపై జాతీయ ఛాదైన వ్యవస్థను సాధించవచ్చునని పార్టీ విశ్వసిస్తున్నదని ఆ ప్రకటనలో వివరించబడింది.

ఈ ఐదు ప్రధాన సూత్రాల పరిధిలో ఇతర అంశాలపై పార్టీ పట్టువిడుపుల దోరణిలో వ్యవహరిస్తుందని అందు తెలియజేయబడింది.

ఉదాహరణకు పేద ప్రజానీకానికి సాయం పడే కార్యక్రమాల విషయంలో భారతీయ జనతాపార్టీ పాలక పక్షంతో కూడా సహకరించేందుకు సిద్ధమవుతుందని, అలాగే అత్యవసరాన్నిన్నవ్వడంలో నిరంకుశత్వం, అవినీతి, జాతీయ వ్యతిరేక విధానాలు కార్యక్రమాలు నిరోధించడంలో సమైక్య పద్ధతిని రూపొందించడానికి ప్రయత్నిస్తుంది.

20 అధ్యాయాల క్రింద విభజించబడ్డ 33 పుటలున్న అప్రైక్లాస్టులుయిల్ నల్రంలో నర్చిన్న విషయాలన్నిటిపై పార్టీ విధాన స్పష్టం చేయబడింది.

నిర్వహణయోగ్యమైన చిన్న రాష్ట్రాల ఏర్పాటును భారతీయ జనతా పార్టీ గట్టిగా సమర్థిస్తున్నదని, పరిణామాన్ని మృదువుగా గావించేందుకుగాను ఏకాభిప్రాయ సృష్టికి కృషి చేస్తుందని కేంద్ర రాష్ట్ర సంబంధాల అధ్యాయంలో స్పష్టంగా చేయబడింది అయితే కేంద్రం బలహీనంగా ఉండడాన్నిగాని, లేదా రాష్ట్రాల అధికారాలను కైవసం చేసుకొనడాన్నిగాని పార్టీ సమర్థించదని కూడా తెలియజేయబడింది.

మానవుని మనుగడకు భంగం రానంత వరకు, దోపిడీ దారి తీయనంత వరకు ఏ సాంకేతిక విజ్ఞానాన్ని పార్టీ నిరసించదని గాంధేయ సోషలిజానికి సంబంధించిన అధ్యాయంలో స్పష్టం చేయబడింది. గాంధేయ దృష్టి పలు పారిశ్రామిక విజ్ఞానానికి వ్యతిరేకం అనే వాదం గాంధేయ దృక్పథాన్ని అపహాస్యంగా వ్యాఖ్యానించడమేనని కూడా స్పష్టం చేయబడింది.

సంజయ్ ప్రభృతులపై కేసు ఉపసంహరణకు అనుమతి

న్యూఢిల్లీ, మే 6 : బరోడా డైనమైట్ కేసులో సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఫరీస్కా దివంగత శ్రీ సంజయ్ గాంధీ, శ్రీ ఎల్. కె. అడ్వాణీ ప్రభృతులపై నమోదైన క్రిమినల్ కేసు ఉపసంహరణకు ప్రాసిక్యూషన్‌కు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ శ్రీ వి. బి. గుప్తా అనుమతి ఇచ్చారు.

ప్రత్యేక కోర్టుల ఏర్పాటుకు నిరసనగా గత ఏడాది మే 1వ జరిగిన ప్రదర్శనలో పోలీసులు, దుకాణదార్లపై జరిగిన దాడుల దరిమిలా 302 మంది యువజన కాంగ్రెస్ [ఐ] కార్యకర్తలపై కేసు పెట్టారు.

బరోడా డైనమైట్ కేసు ఉపసంహరణను సుప్రీంకోర్టు సమర్థిస్తూ, ప్రభుత్వం మార్పులు లేదా రద్దు విధానం మార్పులు కలిగి లక్ష్యంతోజరిగిన వాటిని రాజకీయ సమర్థనగా పరిగణించవచ్చునని పేర్కొన్నది.

గత సంవత్సరం మే 1వ జరిగిన సంఘటనలో శ్రీ సంజయ్‌గాంధీ ప్రభృతులను అరెస్టు చేసి జామీనుపై విడుదల చేశారు. ఈ సంఘటనపై విచారణకు జనతా ప్రభుత్వం మన్‌మోహన్‌సింగ్ గజ్రాల్‌తో లోక్ సభ్య సంఘాన్ని నియమించింది. గజ్రాల్ దర్యాప్తు ఫలితాలు ప్రభుత్వం పరిశీలనలో ఉన్నవి.

టెహరాన్‌లో ఏడుగురికి మరణశిక్ష అమలు

టెహరాన్, మే 6 : టెహరాన్‌లోని ఎవిన్ జైలులో నేటి తెల్లవారు జామున ఏడుగురికి మరణ శిక్ష అమలుపరిచారు.

సన్నగా ఉంటేనే ఆరోగ్యం.....కాదు!

చికాగో, మే 6 : బక్కపల్చగావుండడం ఆరోగ్య లక్షణాలు అని చిరకాలంగా ఉండిన నమ్మకాన్ని పరిగణించే వైజ్ఞానికి సత్యం ఇప్పుడు బయటపడింది.

సుప్రసిద్ధ సంస్థ రాల నుంచి లభించిన సమాచారం సంవత్సరాలవరకు వయస్సుగల అయిదువేల రెండువందల మంది స్త్రీ పురుషులపై ఇరవయ్యేళ్ళ కాలంగా సంస్థ పరిశోధన జరపగా సత్యం వెల్లడయింది. పగటి బరువు పున్నవారిలో కన్నా సన్నపాటివారు, లావుపాటివారిలో మరణాల సంఖ్య హెచ్చుగా కనిపించింది.

మెడికల్ ఎడిటర్ అసోసియేషన్ పత్రికలోని విషయాలు ప్రచురించబడ్డాయి.

గుండె, పూపిరి తిత్తులు, రక్తానికి సంబంధించిన జాతీయ సంస్థ గణాంకాలను తెలియజేసింది. పత్రిక సంపాదకుడు ఈ ఫలితాలకు తోడుగా ఒక సంపాదకీయం వ్రాస్తూ, ఈ ఫలితాలు చాలా మందిని చకితం చేయవచ్చునని, ఆహార నియమాలు మార్పులకు దారి తీయవచ్చునని పేర్కొన్నారు.

శ్రీ భారత యాత్రా స్పెషల్
కొద్ది బెర్తులు మాత్రమే కలవు. త్వరపడండి!
(సంపూర్ణ ఉత్తరదేశ యాత్ర)
9-5-1980న గుంటూరు నుండి బయలుదేరును.
రైలు పూర్తి బెర్తుతో సహా — భోజన — కాఫీ ఫలహారములతో మనిషి ఒకరికి
70 రోజుల యాత్ర రు.1250/— అడ్వాన్సు రు.250M O.లేక డ్రాఫ్టుద్వారా వెంటనే రిజర్వుచేసుకొనండి.
వివరములకు: N. గురునాథం, (ఆర్గనైజర్) పోస్ట్ నెం. 24430. రైలుపేట, గుంటూరు-1.

తాడిపత్రి పురపాలక సంఘము

ప్రకటన

1980—81వ సంవత్సరమునకు తాడిపత్రి పురపాలక సంఘమునకు స్థానికులు సరఫరా చేయుటకు సీలువేసిన టెండర్లు మునిసిపల్ కమీషనరుగారిచేగాని లేక వారిచే అనుమతిపొందిన వారిచేగాని 30—5—80 తేదీన సాయంత్రము 4 గంటల వరకు స్వీకరించబడును. టెండరుధరావత్తు రు.150లు పదరు టెండర్లు పాటైన టెండర్దారు సమక్షమున అదేరోజు సాయంత్రము 4 30 గంటలకు తెరువబడును. టెండరు ఫారములు మునిసిపల్ ఖజానాయందు రు. 2లు చెల్లించి ఆఫీసు పని చేయు దినములో28.5.80వ తేదీలోగా పొందవచ్చును.

కమిషనర్ & స్పెషల్ ఆఫీసర్

DIPR No. 408/C5 Advt / 80

మిలిటరి ఇంజినీరి సర్వీసెస్

పార్టిక్యులర్‌వర్క్ ఏ రకమైన స్టోర్సు కైనను హాండ్లింగ్ సరియు రవాణా పనులకై టెండర్లు జారీ చేయుటకుగాను తగిన తరగతులలో సర్టిఫికేట్లు లభించిన కంట్రాక్టర్ల నుండి ఎంపికలు 10.5.80 వరకు, నారిక్ ఇంజినీర్, 864 ఇంజినీర్ సర్వీస్ సెక్షన్ c/o 99 ఎ.పి.ఒ.వారు కోరుచున్నారు. అందిన విలువ రు. 1 లక్ష. ఎం.యు.ఎస్‌లో ఏమైనాగాని కంట్రాక్టర్లు తమ దరఖాస్తులతో, ఇతర శాఖలలో పనిచేసి అయినట్లు ఉత్తరముల నకళ్లను, ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్, ఆర్థిక స్థితిగతులు లోగడ రెండు సంవత్సరములలో నిర్వహించిన ఇటువంటి పనుల వివరములు ఎవరి వద్ద పని చేసినది తెలియవర్చవలెను.

ఎం. యు ఎస్. లో శాశ్వత సెక్యూరిటీ డిపాజిటు లేని కంట్రాక్టర్లు రు.2500లు ధరావతు చెల్లించవలెను.

da vp. 683 (195) 80

మద్రాస్ మార్కెట్

మద్రాసు, మే 6 :

వేరుసెనగపప్పు	325—00
వేరుసెనగగింజలు రెడి క్వం.	925—00
లుప్పుకం ఎప్పుతోపాటు వేరుసెనగ నూనె చిల్లరధర కిలో	10—00
నువ్వులి 16.5కి డబ్బా లుప్పుకం	
నువ్వుతోనూనె	190—195
రిఫైండ్ వేరుసెనగనూనె	177—178
పామాయిల్	955—960
ఆముదం క్వింటా మద్రాసు	700—00
గోడవున్ వద్ద	116—118
కొబ్బరి నూనె డబ్బా	171—00
చిల్లర ధర	16—50
నువ్వులనూనె	1300—00
అగ్ మార్కా	240—00
చిల్లర ధర 20 కి. బరువు	15—50
వేరుసెనగనూనె చెన్నై	92—00
పంచదార	570—575
మద్రాసు కోడిగుడ్డు డజను	3—96
బార్ సిల్వర్	2525—00
లోకల్ సిల్వర్	2525—00
రిటైల్	25—75
బంగారం	1450—00
22 క్యారెట్ బంగారం	134—25

వెండి బంగారం ధరలు

బొంబాయి మార్కెట్ :

బంగారం	1390—00
వెండి	2430—00

కలకత్తా మార్కెట్టు

వెండి	2350—00

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

నెం. 20/1979కు సవరణ నెం. 3

పని పేరు	సవరించిన సుమారువిలువ	ధరావతు మొత్తం
	రూ.	రూ.
బాణమండ్రివద్ద గోదావరిపై 28 × 93.052మీ. స్పాన్‌తో నిర్మించ తలపెట్టిన మూడవ గోదావరి డబుల్ ట్రాక్ / పనితనికు [గర్డర్లు మినహాయించి] వెల్ ఫౌండేషనులు, సబ్ స్ట్రక్చర్లు నిర్మాణము.	4,70,00,000	50,000

పై పనికిగాను టెండర్లు స్వీకరణకు గడువు 15—5—1980న 15—7—1980 సా. 3 గంటల వరకు పొడిగించబడినది. టెండరు పేపర్లు పాస్టులో 30—6—1980 వరకు, స్వయంగా 14—7—1980 సా. 5 గంటల వరకు ఈ క్రింది పంతకపుదారుని ఆఫీసులో జారీచేయుదురు. ధరావతును 15—7—80 సా. 2—00 గంటలలోగా చెల్లించవలెను. టెండర్లు 15—7—80 సా. 3—30 గంటలకు తెరువబడును.

ఇతర వివరములలో మార్పులేదు.

చీఫ్ ఇంజినీర్ / కన్‌స్ట్రక్షన్,

Pub. 66/80—81 సికింద్రాబాదు.

తాడేపల్లిగూడెం పురపాలక సంఘం

టెండరు నోటీసు

Roc No. F1-2149/80

1980—81 సంవత్సరమునకు ఈ దిగువ ఉదహరించిన వస్తు సరికరములు సరఫరా నిమిత్తం 21—5—1980 తేదీ సాయంకాలము గం. 4—00ల వరకు సీల్డు టెండర్లు మునిసిపల్ కమీషనరు అండ్ స్పెషల్ ఆఫీసరు వారిచే స్వీకరించబడి పదరు టెండర్లు అదేరోజు గం. 4—30 వి. లకు హాజరుగా నున్న టెండరుదారుల సమక్షములో తెరువబడును.

క్ర.సం.	టెండరు పిలువబడిన వస్తువుల వివరము	సుమారు విలువ	టెండరు ధరావత్తు
		రూ.	రూ.
1.	కన్వర్సన్సీ సామానులు	55000	1000
2.	స్టెన్సిల్స్	15,000	100
3.	కొబ్బరినూనె	10,000	100
4.	501 బార్ సబ్బులు	5,000	50
5.	గడ్డి, జనుము, గోధుమ, తవుడు, ఉలవలు, తెలగపిండి వగైరా ..	40,000	1000
6.	ట్రాక్టరు ఆయిల్సు	35,000	500
7.	జి. ఐ. షీటు నైట్ సాయిల్ డ్రమ్స్	25,000	500

టెండరు షెడ్యూలు ఫారములు కావలసినవారు అయితుము 1, 5 లకు రు.10—40లు అయితుం 2, 3, 4, 6 మరియు 7 లకు రు. 5—20లు మునిసిపల్ ట్రెజరీలో రొక్కం చెల్లించి పొందవచ్చును. ఇతర వివరములు ఆఫీసు పనివేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

ఆర్. డి. రామచంద్రరావు,

కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరు,

తాడేపల్లిగూడెం మునిసిపాలిటీ.

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

No. TS/Timber/Trans/80—81

పి. ఓ. కొత్తగూడెం కాలరీస్. పిన్ కోడ్-507 101

ఖమ్మం జిల్లా (ఎ.పి.) తేది 26, ఏప్రిల్—1980

టెండరు నోటీసు

ఈ క్రింద తెలిపిన మైనింగ్ టింబరును ఫిక్స్ట్ గార్డ్స్ స్కూల్, గీడం రోడ్డు జగదళపూడి ప్రక్కగల ఎస్.సి.సి. సామిల్‌నుండి కొత్తగూడెంవద్దగల వారి మెయిన్ స్టోరుకు మరియు పిరియా స్టోర్సు గోదావరి ఖని (రామగుండం రైల్వే స్టేషన్) వరకు రవాణాచేసి, దానిని దిగుమతి స్థలములందు తగు స్వంత పద్ధతిలో పేర్చి పెట్టుటకు పేరుగల రవాణా కాంట్రాక్టర్లనుండి సీలు చేసిన టెండర్లు కోరబడుచున్నవి. క్రమ్యుతం వెలగు టింబరును పూర్తిచేసుకుండి పిల్లల దినవారిగా సైజులు రోజులకు పుష్పత్తి సరాసరి 2000/4000 గుండును. 1980 ఆగస్టు/అక్టోబరు నెలలలోరవాణాకు, అభిలషగల టెండర్దారులు పరిమాణ తేది 1—5—80 నుండి లభించును.

1.	కోయబడిన చోకులు 4′×4′×3″ మరియు 4′×4″×4″ సైజు	సుమారు 3,50,000 ఘనం
2.	ప్రాప్స్ మరియు ఎడ్జెస్ వగైరా	50,000 ఘనం
3.	ప్రాప్స్ మరియు ట్రాస్ బార్స్	10,000 నం.

టెండర్లు గల కవరుమీద పనిపేరు, ముగింపు తేదీ, మరియు తెరువబడు తేదీ స్పష్టంగా వ్రాసి, జనరల్ మానేజరువారి కార్యాలయం, ఎస్.సి.సి. వో లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్, పి. ఓ. వారికి తేదీ మే 16 వాడు సా. 5 గం. లకు ముందునా పంపవలెను. సదర టెండరు తేదీ 1980 మే 17 వ తేదీ ఉ. 10 30 గం. లకు తెరువబడును.

ధరావత్తు క్రింది రు. 5,000 (అయిదువేల రూపాయలను మాత్రం) జనరల్ మానేజరు వారి కార్యాలయంనందు రొక్కంగానైనా, లేదా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్ వారి పేర్న సరియైన విధంగా ఎండార్సు చేసిన బ్యాంకు ఫిక్సడ్ డిపాజిట్ రూపంలోగాని చెల్లింపవలెను. లోక్కపు రసీదు, బ్యాంకు ఫిక్సడ్ డిపాజిట్ రసీదులను టెండర్లకు తప్పనిసరిగా జత పర్చవలెను. లేని యెడల టెండర్లు చెల్లనివగును. ఈ టెండరు టెండర్ నిబంధనలకు జత పర్చిన జనరల్ నియమ నిబంధనలకు లోబడి వుండును.

ఏ టెండరునైనా పూర్తిగా లేక పాక్షికంగా అంగీకరించుటకు లేదు ఏదేని, లేదా అన్ని టెండర్లను తిరస్కరించుటకు జనరల్ మానేజరువారు అధికారం గల్గివున్నారు.

పైనగల నియమ నిబంధన ప్రకారం ఏదైనా టెండరును పూర్తిగా లేదా పాక్షికంగా అంగీకరింపబడినట్లు జనరల్ మానేజరు వారిచేగా, లేదా ఇందుకు తగిన అధికారం పొందిన అధికారిచేనాని వ్రాత సూచకంగా టెండరుదారునికి తెలియజేయబడును. తిరస్కరింపబడిన టెండరులకు చెందిన పార్టీలకు లూ సమాచారం అందజేయబడదు.

జనరల్ మానేజర్

12 Advt/80-81 సింగరేణికాలరీస్ కో లిమిటెడ్.

ప్రకటన

బ్యాంకు ఇన్వెస్టులకు అవకాశము!

బ్యాంకింగ్ సర్వీసు రిక్రూట్‌మెంట్ బోర్డు దరకాస్తు ఫారములు దొరుకును.

రూ. 1 ఎం. ఓ. చేయండి.

విశ్వా లైన్ ఇన్‌స్టిట్యూట్, గవర్నరుపేట, కాంగ్రెస్‌ఆఫీస్‌రోడ్, విజయవాడ-520002

కావలెను

N. T. A. T. College
Kotla Bazar, Chirala-523155
(Regd by Govt. No 107 79)

నిరుద్యోగులకు చక్కని సదవకాశము. భోజనము, హాస్టలు, పుస్తకములు ఉచితము. ఆంధ్రప్రదేశ్ టెక్నికల్ బోర్డు ఆఫ్ విద్యా కేషన్‌వారిచే నిర్వహించబడు పరీక్షలకు ట్రయినింగ్ పొందుటకు స్త్రీ, పురుష అభ్యర్థులు కావలెను. శిక్షణ 2 నెలలు, శిక్షణ కాలములో రు. 80 లు స్థాయిఫండు ఇవ్వబడును. మరియు మెరిట్ స్కాలర్‌షిప్ రు 150లు ఇవ్వబడును. విద్యార్హత(7th pass Degree pass or failed) వయస్సు 15సం.లనుండి 32 సం.ల వరకు. పోస్టులు మూలముగాకూడా శిక్షణగలదు. ఈ పరీక్షలలో పాసయినవారు, వ్యవసాయశాఖలయందు, బ్యాంకర్ ఫ్యాక్టరీలయందు, ఫీల్డ్‌మాన్, ఫీల్డ్‌లసిస్టెంట్, ఫీల్డ్ సూపర్‌వైజర్స్, అగ్రి క్లర్క్స్, అగ్రి టీచర్స్ మొదలగు ఉద్యోగములు చేయవచ్చును. పూర్తి వివరములతో అప్లికేషన్ కొరకు పై అడ్రసుకు మే 20వ తేదీలోగా రు. 3లు ఎం.ఓ. ద్వారా చెల్లించి పొందవచ్చును. —ప్రిన్సిపాల్.

ఒంగోలు పురపాలక సంఘము

విద్యుద్దీకరణ సామగ్రి

టెండరు నోటీసు

P.D L. No. 32-E1-80

తేది 22—4—1980

ఒంగోలు మునిసిపాలిటీలో 1980—81 సంవత్సరము ఉపయోగార్థంఅవసరమగువిద్యుత్ పరికరములను కొనుగోలు చేయుటకు సీలు వేసిన టెండర్లను కోరబడుచున్నవి. అట్టి టెండర్లు దిగువ పంతకము చేసినవారిచే గాని లేక వారి పక్షం అనుమతిపొందిన వారిచే గాని 26.5.80 తేదీ సాయంత్రం 4 గంటల వరకు స్వీకరింపబడి హాజరుగా ఉన్న టెండరు దారుల సమక్షమున అదే రోజు సాయంత్రం 4—30 గంటలకు తెరువబడును.

ధరావత్తు సొమ్ము మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి గాని లేక మునిసిపల్ కమీషనరుగారి పేరిట ఉమ్మడి డ్రాఫ్ట్ తీసికొని అట్టి టెండర్లతో జతపరిచినట్లయితే టెండర్లు జతపరచిన మరియు సరైనవిగా రాక టెండర్లు నిరాకరించబడును.

మిగతా వివరములు ఆఫీసు పనివేయు వేళలలో తెలిసికొనవచ్చును.

పని వివరము ధరావతు మొత్తం

93 నెంబర్లు 250 హాట్సు బిజాగా సూపర్ వో వ్యాంటి లాంప్సు ఫిటింగ్స్ బల్బులతో సహా Type. B/MIT-250 watts రు.2500

(సం) యం. ధర్మారెడ్డి,

కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసర్

DIPR No. 404/C5/Advt/80

కేంద్ర హోమ్‌శాఖ సహాయమంత్రి శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య విజయవాడలో మంగళవారంనాడు కాంగ్రెస్ [ఐ] కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తున్న దృశ్యం.

ప్రభుత్వ సిద్ధాంతాల అమలుకు కట్టుబడి ఉండే అధికారవ్యవస్థ: పెండేకంటి ఉద్ఘాటన

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

విజయవాడ, మే 6 : ప్రభుత్వ సిద్ధాంతాలను అమలు చేయడానికి కట్టుబడి ఉండే అధికార వ్యవస్థ ఉన్నప్పుడే సమస్యలు పరిష్కారం కాగలవని కేంద్ర హోమ్, పార్లమెంటరీ వ్యవహారాల శాఖల సహాయ మంత్రి శ్రీ పెండేకంటి వెంకట సుబ్బయ్య చేడిక్కడ ఉద్ఘాటించారు.

పాత బస్తీలోని ఎస్. కె. పి. వి. హిందూ హైస్కూలులో జరిపిన కాంగ్రెస్ [ఐ] కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ, ఇటువంటి సమావేశాలవలన ప్రజల సమస్యలు అవగాహన చేసుకోడానికి వీలు కలుగుతుందని, సాంప్రదాయకంగా జరిగే ఇటువంటి పద్ధతులు ఇటీవల వెనుకబడ్డాయని ఆయన అన్నారు.

జనతా పాలనలో పేదలకు సంబంధించిన అర్థిక కార్యక్రమాలకు అంతరాయం ఏర్పడిందని, అది గమనించే శ్రీమతి గాంధీకి ప్రజలంతా తిరిగి అధికారం ఇచ్చారని శ్రీ సుబ్బయ్య పేర్కొన్నారు.

అంతకు ముందు వర్తకులు సూచించిన స్థానిక సమస్యలను ప్రస్తావిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం వాటిని పరిష్కరించవలసి ఉన్నదని, వాటి పరిశీలను అందుకు సంబంధించిన వారితో చర్చలు జరుపుతామని కేంద్ర మంత్రి చెప్పారు.

అధికారులకు, కార్యకర్తలకు మధ్య సంధాన కర్తలుగా ప్రజా ప్రతినిధులు వ్యవహరించాలని ఆయన ఉద్బోధించారు.

చైతన్యము, దూరాలోచన, సిరా ంతాల అనుగుణంగా పాలనా వ్యవస్థను తీర్చిదిద్దగల అధికార వ్యవస్థ రావాలని ఆయన అన్నారు.

స్థానిక మద్రాసు గూడ్స్‌షెడ్డును తాడే ఎర్రికి తరలించే ప్రతిపాదనవల్ల నష్టం చేకూరుతుందని ఆ ప్రతిపాదనను విరమింపచేయాలని కార్మిక సంఘం చేసిన విజ్ఞప్తిని ప్రస్తావిస్తూ, దానికి సంబంధించిన అధికారులతో పాట్లాడతామని కేంద్ర మంత్రి తెలియజేశారు.

పనికి ఆహారం పథకం క్రింద రాష్ట్రానికి అదనపు కేటాయింపుజరగాలన్న కోర్కెను ప్రస్తావిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం నుంచి నియోగానికి సంబంధించిన సర్టిఫికేట్లు" సకాలంలో రావడంలేదని, అవి వస్తే అదనపు కేటాయింపు జరిగేందుకు వీలుపడగలదని మంత్రి సమాధానమిచ్చారు. ఈ వ్యవహారాన్ని గూర్చి పంచాయతీరాజ్ శాఖమంత్రితో గూడా మాట్లాడామని ఆయన అన్నారు.

కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వాలు అమలు పరచవలసిన బాధ్యత వాటిమీద ఉన్నదని ఆయన అన్నారు.

కార్యకర్తలు చైతన్యవంతులుగా ఉండి సమస్యలను ప్రజా ప్రతినిధుల దృష్టికి నిర్భయంగా తీసుకొని రావాలని ఆయన ఉద్బోధించారు.

శాసన సభ్యుడు శ్రీ పాతిన చిన్న అధ్యక్షత

(మిగతా 4 వ పేజీలో)

నాయనమ్మకు విషమిచ్చి చంపి నగల చోరీ

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, మే 6 : పశ్చిమ గోదావరి జిల్లా ముళ్లపర్రు గ్రామంలో యీ నెల 3వ తేదిన, ఎస్, ఉత్తమరావు అనే ఒక వ్యక్తి, తనతో లాలూచీ అయిన ఎం. నాగేశ్వరరావు అనే వానితో కలసి, వృద్ధురాలైన తన నాయనమ్మ ఎస్.వీరమ్మకు, ఆమె ఇంటిలో ఏదో విషం కలిపిన చల్లని పానీయం అందజేశాడు. ఆమె ఆ శీతల పానీయం త్రాగి పైకంలో పడి తర్వాత, మృతి చెందింది. నిందితుడు ఉత్తమరావు ఆమె రొంటిని కట్టుకున్న తాళపు చెవులను తొలగించి, రు. 85 వేల విలువైన బంగారు నగలూ, వెండి, రాగి, నాణాలు, రు. 7 వేల నగదు ఒక కొయ్యపెట్టెలోనుంచి తీసుకున్నాడు.

లాలూచీలంలన ఎం. నాగేశ్వరరావుతోపాటు యీ ఉత్తమరావు అనంతరం ఆ ఇంటినుంచి తప్పించుకునిపారిపోయాడు. ఉత్తమరావు యీ నేరం సాగిస్తూ ఉన్నంతసేపూ, ఏవ్వరూ రాకుండా నాగేశ్వరరావు బయట కాపుదల కాశాడు. ఇలా అపహరించిన మొత్తం ఆస్తిని ఉత్తమరావు తన కొబ్బరితోటలో ఒక గోతిలో పాతి ఉంచాడు. ఇద్దరు నిందితులను మే 4 నవ తెల్ల చేయటం జరిగింది. ఉత్తమరావు తాను చేసిన నేరం బయట పెట్టటంతో, మొత్తం ఆస్తిని పోలీసులు స్వాధీనంచేసుకున్నారు

సరీన్ వివరణ

(1 వ పేజీ తరువాయి)

అస్సాం పరిస్థితి గూర్చి చర్చలు జరిపారు.

అస్సాం ప్రాంతంలో అపార ధాన్యాలు, జీడిపప్పు, కిరోసిన్, ఉప్పు, మొదలైన వస్తువుల సమస్యలు విషయమై ఏమి చేయదలచినదీ, తెలియచేయ వలసిందిగా ప్రధాని అడిగారని ఆయన అన్నారు.

పరిహారాల నుంచి పదేశియులు ఇంకా లక్రమంగా రావటం గిరోధించటకు ఏమి చర్యలు తీసుకోబడుతున్నవి, అని కూడా ఆమె ప్రశ్నించారని శ్రీ సరీన్ చెప్పారు.

"పదేశియులలో వ్యవహరించటం అనే సమస్య కొనసాగే ప్రక్రియ" అని శ్రీ సరీన్ చెబుతూ కొత్తగా అక్రమంగా ప్రవేశించిన వారిని కొందరిని, వెనుకకు పెడలగొట్టటం జరిగింది. ఆందోళన కొనసాగుతూ ఉంటే జరుగవలసిన ప్రధానమైన పని, ఇంకా కొత్తగా పదేశీయులు అక్రమంగా ప్రవేశించటం జరగదని రూఢి అయ్యేటట్లు చేయటం అని శ్రీ సరీన్ చెప్పారు.

వర్షాకాలంలో అవసర వస్తువులు లభించని స్థితి ఏర్పడకుండా అస్సాంలోని అయా ప్రాంతాలకు ఆహార ధాన్యాలు, ఉప్పు, పెట్రోలు ఎంటి వస్తువులు తరలించబడ , పేరటం రూపొందించే నిమిత్తం తాము ఆహార సంస్థలు, రైల్వే బోర్డులతో చర్చలు జరిపినట్లు శ్రీ సరీన్ వివరించారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి క్రమేణ అదుపులోనికి వస్తున్నది అని ఆయన తెలిపారు.

పెలాది ప్రదర్శనులఅరెస్టు

[illegible], మే 6: విశాఖపట్నం పట్టణపు ఉప్పులో జరుగుతున్న ఆందోళనలు ప్రస్తుతం సాగించబడుతున్నాయి. రోజులో [illegible] రెండు లోపల, స్ట్రైకుగా నున్న [illegible] సంబంధి ప్రజలు పెట్రోలు కమిషనర్‌లు, సహ కమిషనర్ ఆఫీసర్‌లు, మరికొందరు [illegible] కార్యాలయాలకు ముందు [illegible] [illegible] అయినట్లు [illegible] తెలిసింది.

[illegible] విద్యార్థులు [illegible] సంఘీభావం [illegible] ఆందోళనకు పిలుపు నిచ్చారు.

ఎల్ల కెందాలు, పట్టణాలు ధరించిన సలుపులు ప్రజలు నిర్భయంగా లభిస్తున్నాయి అని అధికారు పేర్కొన్నారు. [illegible] తెల్పారు.

[illegible] చేసిన వారు, అత్యవసర పనులు చేసినవారు కూడా [illegible] గిరిగీ

పట్టణాలలో గుడిసె వాసులను ఖాళీ చేయిస్తే ప్రతిఘటన: ప్రతిపక్షాల హెచ్చరిక

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, మే. 6 : అనేక మంది ఇందిరా కాంగ్రెస్ నాయకులు, శాసనసభ్యులు పట్టణ ప్రాంతాలలో పేదవారికి ప్రభుత్వ భూములను అమ్ముతున్నారని, ప్రతిపక్షాలు చెందిన అయిదుగురు శాసన సభ్యులు అంశాసిస్తూ, ఈ విషయమై న్యాయ విచారణ జరిపిస్తే బుజువుచెయ్యగలమని పేర్కొన్నారు.

శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ కొండా నారాయణరెడ్డి [కాంగ్రెస్—యు], భారతీయ జనతా పార్టీ సభ్యుడు శ్రీ వి. రామారావు, శ్రీ కె. ఎస్. మహేంద్ర [సి.పి.ఎం.] శాసనసభలో జనతా పార్టీ నాయకుడు శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి, శ్రీ ఎం. హనుమంతరావు [మార్క్సిస్టు] నేడిక్కడ పత్రికా ప్రతినిధులు సమావేశంలో మాట్లాడుతూ పై విధంగా అన్నారు.

ప్రతిపక్షాల సానుభూతి పొందుతున్న సరూర్ నగర్‌లోని గుడిసెల వాసులను ప్రభుత్వ భూమినుండి ఖాళీ చేయించడం జరిగిందని, వారు ఆరోపించారు.

కొన్ని శక్తులు అక్రమణలను ప్రోత్సహిస్తూ ఇండ్ల స్థలాలు పొందడంలో అక్రమణదారులు ప్రాధాన్యం పొందేట్లు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్య ఆర్డరహితమయినదని వారు అన్నారు కడచిన మూడు సంవత్సరాలలో ఇంట నగరంలోను, యితర పట్టణ ప్రాంతాలలోను ప్రభుత్వ యిండ్ల స్థలాలను యివ్వలేదని, అది గాక, అనేక ముఠాలవారు పెరిగి పోయాయని వారు నివర్తించారు.

హెచ్చు ప్రజాపయోగానికి [illegible] భూములు అపరమయిన పక్షంలో గుడిసె వాసులను ప్రత్యామ్నాయ స్థలాలను చూపించిన తర్వాతనే ఖాళీ చేయించాలని వారు సూచించారు

ముందుగా ఎటువంటి నోటీసు యివ్వకుండానే గుడిసె వాసులను ఖాళీ చేయించేందుకు ప్రభుత్వం ఒక ఆర్డినెన్స్‌ను జారీ చెయ్యాలని యోచిస్తున్నట్లు వెలుస్తున్నదని, ఇది సామాన్య న్యాయ సూత్రాలకు విరుద్ధమని, కనుక ప్రతిపక్షాలు ఈ ఆర్డినెన్స్‌ను వ్యతిరేకిస్తామని వారు అన్నారు.

నగర పోలీసు కమిషనర్ శ్రీ పద్మనాభన్ పోలీసు కమిషనర్‌గా కాకుండా రాజకీయ వాదిలాగా మాట్లాడడాన్ని ప్రతిపక్ష నాయకులు గర్హించారు.

సరూర్‌నగర్‌లో ఖాళీ చేయించిన వారికి ప్రభుత్వం ఆ భూమిని వెంటనే తిరిగి యివ్వాలని ప్రతిపక్ష నాయకులు విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వం యిక మీదట ఎక్కడయినా గుడిసెవాసులను ఖాళీ చేయిస్తే ప్రతిఘటించ జరుగుతుందని, వారు హెచ్చరించారు, భూములనుండి ఖాళీ చేయించే కార్యక్రమానికి ప్రభుత్వం జారీ చేయబోయే ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని సమీకరించవలసిందిగా గుడిసె వాసులకు, ప్రజాస్వామ్య వర్గాలకు పై నాయకులు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలోని అన్ని పెద్ద పట్టణాలలో భూములనుండి ఖాళీ చేయించే కార్యక్రమాన్ని శాంతియుతంగా ప్రతిఘటించవలసిందిగా తమ పార్టీ శాఖలను ఆదేశించడం జరిగిందని వారు తెలిపారు.

[illegible] తాలూకా ఎర్రగుంటపల్లి వద్దనున్న సమాజ ప్రవాహక గొట్టపు బావి

పరక్కా సమస్యకు సంతృప్తికర పరిష్కారం: శ్రీ శర్మ ఆశాభావం

కలకత్తా, మే 6 : ఫరక్కా బరాజుండి తగినంతగా నీరు నష్టాలు రాకపోవడం వల్ల కలకత్తా రేవు ఇబ్బందులకు గురవుతున్నది. హుగ్లీనదిలో నౌకల రాకపోకలను బట్టి కలకత్తా రేవు రద్దీ అధారపడి ఉంటుంది. అందువల్ల నీటి తగినంత నీరు నష్టాలు లేని ఈ సమస్యకు సంతృప్తికరమైన పరిష్కారం కుదరగలదన్న ఆశాభావాన్ని కేంద్ర నౌకాయాన మంత్రి శ్రీ ఎ. పి. శర్మ వ్యక్తపరచారు.

కలకత్తా రేవు సమస్యలపై రెండు రోజులు జరిగే సదస్సుకు ప్రారంభోత్సవం చేస్తూ కలకత్తా డాక్ విధానాన్ని ఆధునికీకరించాలన్న దానికి కేంద్రం కట్టుబడి ఉందని, అయితే శ్రామికుల్లో సమ్మెలు, పని నిలుపుదలవల్ల ప్రయోజనం ఉండదని తెలుసుకోవాలని అన్నారు.

కలకత్తా రేవు సదికి సంబంధించిన దని అందువల్ల దానికి ఒక ప్రత్యేకత ఉన్నదని కొంతకాలంగా హుగ్లీనదిలో లోతు తగ్గుతున్నదని 1938 నుంచి ప్రభావం కలకత్తా రేవుపై పడుతున్నదని శ్రీ శర్మ అన్నారు.

ఎగువ ప్రాంతంలో గంగా జలాల విడుదల సమస్యవల్ల ప్రస్తుత సమస్య ఉత్పన్నమైనదని ఫరక్కాను కట్టింది. హుగ్లీకి నీటి సప్లయి బాగా ఉండడానికి ఆయన అన్నారు. 1975 బరాజ్ ప్రారంభమైన నప్పటినుంచి నీటి సప్లయి కొనసాగుతున్నది. ఇప్పుడువలసినంత నీరు వదలడం లేదు అని ఆయన అన్నారు. ఇది సమస్య దీనికి పరిష్కారం కావాలి. దీనికి సంతృప్తికరంగా పరిష్కరించగలమని ఆశిద్దామన్నారు.

ఇందిరా కాంగ్రెస్‌కు తొలి విజయం

నాగపూర్, మే 6 : మహారాష్ట్ర శాసన సభకు జరగనున్న ఎన్నికలలో ఇందిరా కాంగ్రెస్‌కు తొలి విజయం లభించింది.

చంద్రపూర్ జిల్లా రాజురా నియోజకవర్గ ప్రజలు [ఎ. ఐ.] నియోజకవర్గం నుంచి ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీరామ తలాండీ పోటీ లేకుండా ఎన్నికయినట్లు రిటర్నింగ్ ఆధికారి శ్రీ డి. వి. ఎరాండ పెట్టిన నిన్న ఉప సంహరణల గడువు ముగిసిన వెంటనే ప్రకటించారు.

దోపిడీకి పాల్పడ్డ బృందం పట్టివేత

బందరు, మే 6 : గత ఏడాది భాస్కరపురంలో జరిగిన రెండు దోపిడీదొంగతనాలు నిందితులుగా ఆరోపించబడుతున్న ఎం. పిచ్చేశ్వరావు, పాలేటికిషోర్‌కుమార్, ఇనగంటి నందకిషోరు అనే వారలను అరెస్టు చేసి దోపిడీ చేసిన ఆస్తి స్వాధీనపరచుకొని ఈ ముగ్గురిని రిమాండు నిమిత్తం 29వ కోర్టుకు అప్పగించినట్లు ఈ కేసులో ఎస్. పేట సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ కె. ఎస్. ఎస్. ప్రసాద్, చిలకలపూడి సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్. ఎ. రహమాను, ఐడి. పార్టీ శ్రీ దావూద్ బాగా కృషిచేసినట్లు తెలిసింది.

ఈ దోపిడీలు పట్నంలో పెద్ద సంచలనం కల్గించినాయి. [స్వ.వి.]

యుగోస్లావియాపై రష్యా ప్రభావం : పాశ్చాత్య దేశాల ఆందోళన

బెల్‌గ్రేడ్, మే 6 : యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో భౌతిక దేహానికి కడచిన రాత్రంతా వేలాది ప్రజలు శ్రద్ధాంజలి ఘటించారు.

టిటో గత 35 సంవత్సరాలుగా దేశాధ్యక్ష పదవిలోఉన్నారు. ఆయన భౌతిక దేహాన్ని నగర మధ్య భాగంలో ఉన్నపార్లమెంటు భవనంలో ఉంచారు. భవనమంతా విద్యుద్దీపాలతో అలంకరించారు. భవనం వెలుపలకిలోమీటరు దూరం వరకు క్యూలలో ప్రజలు నిలిచి ఉన్నారు,

ఎర్రని తివాలీలు పరచబడి ఉన్న పెద్ద హాలులో టిటో భౌతికకాయాన్ని ఎత్తయిన వేదిక మీద ఉంచారు. ఆయన దేహంపై అరుణపతాకం అచ్చాదనగా ఉన్నది.

విషాదయాత్ర నిన్న రాత్రి తొమ్మిది గంటలకు జరిగింది.

టిటో అంత్య క్రియలకు భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, చైనా ప్రధాని హువా కువోఫెంగ్, బ్రిటిష్ ప్రధాని మార్గరెట్ థాచర్, జపాన్ ప్రధాని బహిరా పట్టిపు జర్మనీ చాన్సలర్ స్మిడ్, ఫ్రెంచి అధ్యక్షుడు డిస్టాంగ్, అమెరికా ఉపాధ్యక్షుడు వాల్టర్ మొండేల్ సహా పెక్కు దేశాల అధినేతలు హాజరవుతున్నారు.

పొరుగున అధ్యక్షుడు బ్రెజ్నెవ్ కూడా వస్తే బెల్‌గ్రేడ్‌లో అనుకోని విధంగా శీఘ్రాగ్ర సమావేశం జరిగినట్టే అవుతుంది.

స్వతంత్ర పంథాలో నడచిన టిటో ఇప్పుడు లేనందువల్ల యుగోస్లావియా కూడా ఇకపై రష్యా అధిపత్యంలోకి వెళ్లిపోవచ్చునని

(మిగతా 6 వ పేజీలో)

ఆరోగ్యం మెరుగుపడేవరకు లాల్వాని బెయిల్ వినియోగించుకోవడు

న్యూఢిల్లీ, మే 6 : లాల్ లాల్వాని ఆరోగ్యం మెరుగుపడి, తిరుగగలిగే వరక

వార్తాకదంబం

పెద్దాపురం ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠ

పెద్దాపురం, మే 6 : స్థానిక శ్రీకన్యకా పరమేశ్వరీ అలయంలో "బంగారు ధ్వజ స్తంభ ప్రతిష్ఠ" ప్రత్యేక పూజలు నిర్వహించి రాపు దంపతులచే, శ్రీమతి 28 న లలి వైభవంగా జరిగింది.

దేవస్థానం చైర్మన్ శ్రీ తమ్మన నుబ్బారావు అతిథులకు స్వాగతం పలికారు.

శ్రీ కాకుంటి ఆంజనేయులు 2 వేలమంది పేదలకు అన్నదానం చేశారు. [స్వ వి.]

పెద్దాపురంలో మేడే

పెద్దాపురం, మే 6 : ఇక్కడ డైలీ మార్కెట్ సెంటర్లో మార్క్సిస్టు పార్టీ ఆధ్వర్యాన "మేడే" అతి వైభవంగా జరిగింది.

టౌన్ పార్టీ, కార్యదర్శి శ్రీ కె. కనకం జెండాను ప్రతిష్ఠించారు. శ్రీ పి. ప్రభాకరరావు మేడే ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థి, యువజన సంఘాలు చెందిన కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

శ్రీ డి. కృష్ణబృందం ఉత్తేజకర గేయాలను ఆలపించారు. [స్వ వి]

ఆర్టీసి సూపర్వైజర సభ

చీరాల, మే 6 : శ్రీ జుర్. వెంకట్ అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ లోక్సు రవాణా సంస్థ మాపర్వైజర్ల సభలో వైస్ చైర్మన్ పిఠి నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను గూర్చి చర్చించారు సర్వశ్రీ నాగేశ్వర సింగ్, రాజ, లక్ష్మణ, పాపారావు ప్రభృతుల ప్రసంగించారు. తమ సమస్యల పరిష్కారంకు యాజమాన్యంతో సంప్రదింపులు జరపాలని సభ నిర్ణయించింది. [స్వ.వి.]

వాటశాల ద్వారా సమాజ చైతన్యం: కందిమళ్ల ఉద్ఘాటన

చీరాల, మే 6 : సమాజంలో చైతన్యాన్ని కల్గించటానికి వాచనాలయ వ్యవస్థ సాధనమని, పాశ్చాత్య దేశాలలో వాచనాలయ రంగం ఎంతో అభివృద్ధి చెందిందని, మనదేశంలో సినిమాయా జాలంలో పిక్కినాటకరంగం అభివృద్ధి చెందటంలేదని, ఇక్కడ సినిమాలలో పర్యారు వై. ఎల్. నెహ్రూ కాలాల ప్రాంగణంలో, నాగులపాలెం కళాశాలలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి నాటకపోటీ ప్రారంభసభలో ప్రసంగిస్తూ శ్రీ కందిమళ్ల నారాయణమూర్తి అన్నారు.

సభకు శ్రీ కొల్లా సుబ్బారావు అధ్యక్షత వహించారు. సర్వశ్రీ కన్నాటి లక్ష్మీనరసయ్య, కోరుమూరు సీతారామయ్య, గోగినేని వీరయ్య ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ అన్నగడ వెంకటేశ్వర్లు సంగీత పూజలో కార్యక్రమం ప్రారంభం అయింది. [స్వ.వి]

శ్రీ వటరాజ కళాసమితి సమావేశం

కందుకూరు, మే 6 : స్థానిక శ్రీ సుంకర శ్రీనివాసరావు అధ్యక్షతన స్థానిక శ్రీ వటరాజ కళా సమితి సమావేశం జరిగింది.

జిల్లా స్థాయి కార్యవర్గం అధ్యక్షులుగా శ్రీ సి. హెచ్. వెంకట్రావు, ఉపాధ్యక్షులుగా శ్రీ ఏ. ఆర్. డి. లక్ష్మీరావు, శ్రీ కె. కృష్ణమూర్తి, శ్రీ పి. రాధా కృష్ణమూర్తి, శ్రీ సి. హెచ్. కోటయ్య శ్రీ సుంకరశ్రీ శ్రీనివాసరావులు ఎన్నికైనారు. కోశాధికారిగా శ్రీ పేర్ల విశ్వనాథం, కార్యదర్శులుగా శ్రీ వి. శివరామేశ్వరరావు, శ్రీ పి. శ్రీనివాసరావు, శ్రీ కె. వి. సుబ్బారావులు ఎన్నుకోబడ్డారు.

ముమ్మిడివరంసమితి సలహా సంఘ సమావేశం

అమలాపురం, మే 6 : ముమ్మిడివరం పంచాయతీ సమితి సలహా సంఘ సమావేశం ఇటీవల సమితి అధ్యక్షులు శ్రీ పి. వి. సి. రామారావు అధ్యక్షతన సమావేశం అంబేద్కర్ జ్యోతిగల గ్రామాలు మాదిరిగా త్రవ్వే కార్యక్రమము [illegible] చేయాలని తీర్మానించింది.

సమితిలో ఉప్పరు ప్రదేశము [illegible] లో చదువుకొనుచున్న విద్యార్థులకు [illegible] త్యక్షము పాటశాలలో పరుగుదూరాన్ని నిర్మించాలని, టి. కొత్తపల్లి ప్రాథమిక [illegible] కేంద్రమునకు రిజిస్ట్రేషన్ గావించాలని సర్పంచ్‌లు కోరారు.

సమితిలోని అభివృద్ధి కార్యక్రమములు అన్ని వివరిస్తూ సమితి మేనేజరు శ్రీ దెం సుబ్బారావు కాపుశ్వరరావు ప్రాథమిక పాఠశాలలోని పిల్లలు జూన్ 8 లోగా పూర్తి కావుచున్నారు. అమలాపురం లయన్సు క్లబ్ అధ్యక్షులు శ్రీ సి. సత్యనారాయణ రావు సమితి ఖరీదు ఎంపిక అయిన నారాయణపాలెం గురించి చక్కటి సినిమా జాగ్రత్తలను వివరించారు. [స్వ వి]

కార్యాచరణ సంఘం సమావేశం

అమలాపురం ప్రాంతపు సరిహద్దు ప్రాంతాలకు సంబంధించిన కార్యాచరణ సంఘం శ్రీ పాతుల సీతారామరావు అధ్యక్షతన సమావేశం అయింది. పోలవరం బ్యారేజి నిర్మించబడే ప్రాంతంలో సర్వే జరిపి పునరావాస సంఘ కేంద్రం త్రవ్వకాలు సాగించాలని, రాజమండ్రి పిచ్చికుంటకు పడ్డ గోదావరినది పరీవాహక ప్రాంతంలో పునరావాస సంఘము చేసిన పాటి నిర్వహణలో ఎదురవుతున్న లోటుపాటులను గూర్చి చర్చించారు సర్వశ్రీ నాగేశ్వర సింగ్, రాజ, లక్ష్మణ, పాపారావు ప్రభృతుల ప్రసంగించారు. తమ సమస్యల పరిష్కారంకు యాజమాన్యంతో సంప్రదింపులు జరపాలని సభ నిర్ణయించింది. [స్వ.వి.]

మెడికల్ రిప్రజెంటేటివ్స్ సంఘం సభ

ఆంధ్రప్రదేశ్ మెడికల్ రిప్రజెంటేటివ్స్ సంఘం సమ్మెణాభ మెడికోర్కెలపై సంఘం కార్యాలయ ఆవరణలో జరిపింది.

శ్రీ ఎస్. ఎస్. స్వామి అధ్యక్షత వహించిన సభకు లయన్సెస్ క్లబ్ కమిషనర్ శ్రీ పి. ఎ. రావు ముఖ్య అతిథిగా విచ్చేసారు. సంఘం కార్యదర్శి శ్రీ ఎ. ఎస్. జి. ఎస్. నారాయణ ముఖ్య అతిథిని పరిచయం చేశారు.

సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్. పీర్రాజు సంఘపు సమస్యలు వివరించారు.

సి. పి. ఐ. ఊరేగింపు

మే దినోత్సవ సందర్భంగా స్థానికంగా ఎ. ఐ. టి. యు. సి., సి. పి. ఐ. ఆధ్వర్యాన పురవీధులలో ఊరేగింపు జరిగింది. సుమారు ఆరువేలమంది కార్యకర్తలు పాల్గొన్నారు. పురవీధులలో ఊరేగింపు అనంతరం తాంపేట సెంటర్ వద్ద జరిగిన బహిరంగ సభకు శ్రీ ఎ. వి. రమణయ్య అధ్యక్షత వహించారు. శ్రీ ఏదారావు రామారావు, శ్రీ గార్లంక పుణ్యం తాజ ప్రసంగించారు. ఈ సంవత్సరం సాధించిన విజయాలు మున్నెన్నడూ సాధించలేదని, స్థానిక సంస్థల ఎన్నికలకు దినానికి 8 ఎనిగంటలు సాధించబడ్డాయని, ఇది దేశంలో మరెక్కడాలేదని, పట్టణంలో 57 బట్టల దుకాణాల్లో పనివారికి కనీస వేతనాలు అమలు పరచబడ్డాయని, పేదరిల్లులో కాంట్రాక్టు పనివారికి గ్రాట్యుటీ సాధించబడిందని వక్తలు ఉద్ఘాటించారు జిల్లా లేబర్ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. శంకరరావు ఎందరు సమర్పణ గావించారు.

రాజమండ్రిలో త్రవ్వకాల ఛాయాచిత్రాలు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

రాజమండ్రి, మే 6 : స్థానిక ఆంధ్ర కేసరి జూనియర్ కళాశాలపై పురావస్తు పరిశోధనశాఖ త్రవ్వకాలు జరిపిన స్థలాన్ని పట్టి దిబ్బను, చంద్రికా థియేటరును హైదరాబాద్ దూరదర్శిని యూనిట్ వారు ఛాయాగ్రహణం చేశారు.

ప్రోగ్రామ్ అధికారి శ్రీ ఎం. సి. వి. కిషర్ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

స్థానిక కార్పొరేషన్ సుబ్బారావు ప్రభుత్వ పురావస్తు ప్రదర్శనశాలలో పుంచబడిన ఎంది ఫ్రగ్రహం [13 వ శతాబ్ది] మొదలైన వాటి చిత్రాలను కూడా యూనిట్‌వారు తీశారు.

పురావస్తు పరిశోధనా శాఖాధికారి శ్రీ డి. ఎస్. ఎస్. శాస్త్రి, ప్రభుత్వ పురావస్తు ప్రదర్శనశాల గైడ్ లెక్చరర్ శ్రీ కె. గోపాలకృష్ణమూర్తి చిత్రకారులలో పాల్గొనగలరు.

చంద్రిక థియేటరువద్ద త్రవ్వకాలలో ఎదురుపడిన యక్షిణి కాంస్య విగ్రహం దక్షిణ భారత దేశంలో అతి పురాతన మైనదిగా భావించబడుతుంది.

అనుదుసముద్రం పేటలో ఘరణ : 16 మందికి గాయాలు; ఒకరి మృతి

[స్వకీయ విలేకరి]

వెంకటగిరి, మే 6 : నెల్లూరు జిల్లా, అత్మకూరుతాలూకా అనుదు సముద్రం పేట గ్రామంలో ధాన్యం వ్యవహారములో ఏప్రిల్ 16వ తేదీ యిరువర్గాల మధ్య ఘర్షణ ఏర్పడి తత్ఫలితంగా 16 మందికి గాయాలు యింకో 5 మందికి బలమైన గాయాలు తగిలి అత్మకూరు ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించడం జరుగింది వారిలో ఒకరు నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించుటకు పరిస్థితి మార్చ సమస్యలతో దినిపోయారు. అత్మకూరు పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ సరకరాజు దర్యాప్తు చేపట్టారు.

రాజమండ్రిలో మేడే వేడుకలు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

రాజమండ్రి, మే 6: రాష్ట్రప్రభుత్వ కార్మికశాఖ ఆధ్వర్యంలో స్థానిక కార్మిక సంక్షేమ కేంద్రం వద్ద మే దినోత్సవ సభ జరిగింది. అసిస్టెంటు లేబర్ కమిషనర్ శ్రీ సి. వి. రావు అతిథులకు అహూతులకు స్వాగతం చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్ పేపర్‌మిల్స్ ప్రధాన కార్మిక సంక్షేమ అధికారి శ్రీ ఎస్. వి. చౌదరి అధ్యక్షత వహించారు. పట్టణ కాంగ్రెస్ [ఐ] నాయకుడు డాక్టర్ ఎస్. సత్యనారాయణ సి. పి. ఎం. జిల్లా కార్యదర్శి శ్రీ జి. ఎస్. బాలాజీదాస్, జిల్లా ఐ. ఎన్. టి. యు. సి. అధ్యక్షుడు శ్రీ ఎస్. వి. చౌదరి, సి. పి. ఐ. నాయకుడు శ్రీ ఏదారావు రామారావు, న్యాయవాది శ్రీ ఎస్. ఎం. చౌదరి, రాష్ట్ర మెడికల్ రిప్రజెంటేటివ్స్

1974 ఎనిమిది 25వ మార్షల్ టిటోకు నెహ్రూ అవార్డును అప్పటి రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి అందజేస్తున్న దృశ్యం

నెల్లూరు జిల్లాలో బకాయిల బలవంతపు వసూళ్లు: కొండయ్య విమర్శ

నెల్లూరు, మే 6 : నెల్లూరు జిల్లాలో రుణాలు తెచ్చి చిన్న రైతాంగం నుండి బలవంతంగా బిల్లులు రుణాలు బకాయిలు వసూలు చేస్తున్నారని మాజీ శాసనసభ్యులు శ్రీ వి. వి. కొండయ్య మీడియా ప్రతినిధులతో విమర్శించారు.

గత ఏడాది అక్టోబరు నుండి ఎంపిక చేసిన పట్టి రీత్యా గా ఉన్నప్పటికీ, ఇప్పటికీ అన్నిరకాల రుణాల వసూలును వాయిదా వేసేందుకు ప్రభుత్వం అంగీకరించిందని ఆయన తెలిపారు. ఎంతో చిన్న మొత్తాలు చేసినట్లు రికార్డుల్లో చూపించినప్పటికీ, నిజంగా జరిగిన సహాయం స్వల్పమని, పెద్ద మొత్తాలు దుర్వినియోగం అయ్యాయని, దుర్వినియోగం తీరు అందరికీ తెలిసిందేనని ఆయన వివరించారు.

ఇలా ఉండగా ఇప్పుడు బలవంతంగా బకాయిలు వసూలు ప్రారంభించి, అధికార్లు రైతాంగాన్ని వేధిస్తూన్నారని ఇళ్లల్లోని సామగ్రిని స్వాధీనం పట్టుకు పోతున్నారని ఆయన ఆరోపించారు.

ఉత్కూరు తాలూకా కాకుపాలెం గ్రామంలో జరిగిన సంఘటనలను ఆయన ఉదహరించారు. అక్కడ ఒకరింట్లో మగవారు లేనప్పుడు ఆడవారు అడ్డు పడుతున్నా లాగుకుందామ ఇంట్లో సామగ్రి పట్టుకుపోయారని ఆయన ఆరోపించారు.

పైగా సంఘటన బాధ్యులైన అధికార్లపై చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వం ఎన్నో ప్రకటనలు చేస్తూన్నప్పటికీ ఇంత వరకు అందరికీ పాస్ బుక్‌ల పంపిణీపూర్తి కాలేదని ఆయన వివరించారు.

రుణాల మొత్తాల పేరుతో పంగనామాలు, గొజలు కట్టు చేసే సంఘటనలను నివారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఇటువంటి సంఘటనలు జరగకుండా అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వంపై వత్తిడి చేయాలని ఆయన కోరారు.

—o:o—

శ్రీ పాలే విచారం

న్యూఢిల్లీ, మే 6 : మణిపుర్ శ్రీమతి కోట ముత్తు పట్టు కేంద్ర సమాచార మంత్రి శ్రీ మంతపాలే వివరాలు వ్యక్తపరచారు.

ఆమె కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు.

టెలికన్యూనికేషన్ సిబ్బంది సంక్షేమానికి రు.15 లక్షలు మంజూరు

[స్వకీయ విలేకరి]

నెల్లూరు, మే 5 : రాష్ట్రంలోని టెలికమ్యూనికేషన్స్ సిబ్బంది సంక్షేమ కార్యక్రమాల అమలు నిమిత్తం గత ఏడాది 10 లక్షల రూపాయలు కేటాయించగా, ఈ ఏడాది 15 లక్షలకు పెంచినట్లు ఆంధ్రప్రదేశ్ టెలికమ్యూనికేషనులు జనరల్ మేనేజర్ శ్రీ టి. హన్‌మాన్‌చౌదరి వెల్లడించారు.

ఈ మొత్తంలో అధిక భాగం గ్రీడలకై వినియోగించబడుతున్నది. ఇప్పుడు సిబ్బంది యొక్క స్త్రీల, పిల్లల సంక్షేమం కోసం అధికంగా సొమ్ము ఇందుమండి కేటాయించడం జరిగిందని శ్రీ చౌదరి సేర్కొన్నారు.

టెలికాం స్త్రీ సంక్షేమ సంఘ లక్ష్యాలతో ఇక్కడ పడమర వీధిలోని టెలిఫోన్స్ జూనియర్ ఇంజనీర్ల కార్యాలయంలో నేడు నెలకొల్పబడిన కుట్టు శిక్షణా కేంద్ర ప్రారంభోత్సవ సభకు శ్రీ చౌదరి అధ్యక్షత వహించారు.

శ్రీ చౌదరి తమ ప్రసంగం కొనసాగిస్తూ గతంలో కేంద్రాలు హైదరాబాదు, వైజాగ్‌లో ఏర్పాటయినవి. ఇది మూడవది. త్వరలో భీమవరంలో కూడా ఏర్పాటు చేయబడుతుందని అన్నారు. సిబ్బంది పనిచేయు సమయాలలో పిల్లల్ని సాకేందుకు శిశు విహార్‌ను హైదరాబాద్, వైజాగ్‌లో నెలకొల్పినట్లు తెలిపారు.

కుట్టు కేంద్రం విజయవంతంగా నడిపితే 15 రోజుల తరువాత ఇక్కడ ఫ్యాక్టరీ పెట్టుకోడానికి 200 రూపాయలు మంజూరు చేయగలమని శ్రీ చౌదరి హామీ ఇచ్చారు.

శ్రీ చౌదరి సతీమణి శ్రీమతి మణిచౌదరి ఈ కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు.

బిల్లా స్త్రీ సంక్షేమ శాఖాధికారిణి శ్రీమతి డి. గురుదేవి ముఖ్య అతిథిగా పాల్గొంటూ, పూర్వం స్త్రీలకు ఆధరణా లేక అవినాభావ సంబంధం ఉండేది. ఇప్పుడు కుట్టు మిషనుతో ఆ సంబంధం ఏర్పడిందన్నారు.

ఈ కేంద్రానికి 800 రూపాయల విలువ గల కుట్టు మిషనును నాయుడుగూడెంకు చెందిన శ్రీ గారపాటి రామశాస్త్రి విరాళం ఇచ్చారు. ఉద్యోగులకు, ప్రజలకు సుహృద్భావ సంబంధాలు ఉండాలన్నారు.

తొలుత ఏలూరు టెలికాం డివిజనల్ ఇంజనీరు శ్రీ ఎస్. పార్థసారథి స్వాగతం పలుకుతూ ఈ డివిజనులో 350 మంది సిబ్బంది పనిచేస్తున్నట్లు తెలిపారు.

టెలిఫోన్ ఆపరేటర్ కుమారి ఎన్. సుశీల వందన సమర్పణ చేశారు. [స్వ. వి.]

రాగితీగె కడ్డీలు చోరీ: పాత నేరస్థుని అరెస్టు

చీరాల, మే 6 : ఏప్రియల్ 30వ తేదీనాడు చెంచు పాత నేరస్థుడు చీరాల పోలీసు పోలీసు లైన్సు చేసి, సుమారు 9 వందల రూపాయి విలువగల రాగి తీగె, కడ్డీలు స్వాధీనపరచుకుని ఆర్. పేట సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. ఎస్. ఎస్. ప్రసాద్, ఈ కేసు బయటపడుటకు ఎస్. ఐ. శ్రీ పి. వెంకటేశ్వరరావు నేరస్థుని పై చర్య తీసుకుంటున్నారు.

రోడు రోమియోలు

8మంది విద్యార్థులలోనూ మొత్తం 9 మందిని ఆడపిల్లలను వేధిస్తున్న నేరంపై ఆర్. పేట సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. ఎస్. ఎస్. ప్రసాద్, రామానాయుడు పేట సెంటరులో అరెస్టు చేసి రిమాండుకు పంపారు. [స్వ.వి.]

—o:o—

నాగవాసం తొలగించి నగల అపహరణ యువకుని అరెస్టు

బందరు, మే 6 : స్థానిక బలరాముని పేటలో యింటి నాగవాసం తొలగించి, బంగారు నగలు అపహరించిన కేసులో కీలం జగజ్జీవనరాం అనే యువకుని అరెస్టు చేసి రిమాండు నిమిత్తం కోర్టుకు అప్పగించారు. ఈ యువకుడు స్థానిక హజీ మునిసిపల్ కౌన్సిలర్ కుమారుడని తెలుస్తున్నది.

ఈ కేసు ఆర్. పేట సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. ఎస్. ఎస్. దర్యాప్తు చేసారు.

నాయుడు పేటలో ప్రధాన తపాలాఫీసు ప్రారంభం

వెంకటగిరి, మే 6 : నెల్లూరు జిల్లా, నాయుడు పేటలో ప్రధాన తపాలా కార్యాలయాన్ని సర్వశ్రీ [illegible] ప్రారంభించారు.

[illegible] నిర్వాహకులు తేలుకుంటి [illegible] ఆలు తపాలా [illegible] సెంట్రల్ ప్రధాన తపాలా కార్యాలయం అధ్యక్షులు శ్రీ వి. సి. రామచంద్రమూర్తి అధ్యక్షత వహించారు.

కాకినాడ సర్కిల్ ప్రధాన తపాలా కార్యాలయం [illegible] ప్రధాన తపాలా కార్యాలయం [illegible] ప్రధాన తపాలా కార్యాలయాన్ని [illegible] సెంట్రల్ ప్రధాన తపాలా కార్యాలయం [illegible] ఆధ్వర్యంలో [illegible] ఆధ్వర్యంలో [illegible] ఆధ్వర్యంలో

గంటల పంచాంగం

శ్రీ రౌద్రనామ సం. వైశాఖ బ. సప్తమి: 1980వ సం మే 7 బుధవారం బుధ: బ. సప్తమి: సా 3.02, త్రయ: బ. 1.27, వర్జ్యం: ఉ. 5.52 మొదలు 7.26వరకు. దు.వర్జ్యం: 5.17 మొదలు—

1980వ సం మే 8 గురువారం గురు: బ. అష్టమి: సా. 1.32, భద్ర: బ. 12.28 శే. వర్జ్యం 6.49 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
1938 - 1972

ఆంధ్రపత్రిక

ఒరులేమని యొవరించిన
నరవర యప్రియముగాని నానుడి పలుకన్
దా నొరులకు పని సేయకునికి
నరయఁజుమి నరమధర్మపథములకెల్లన్
(మహాభారతము)

శ్రీ రౌద్రనామ సం. వైశాఖ బ. సప్తమి: బుధవారం

గ్రామాలలో మంచి నీటి ఎద్దడి

—ం—

ఏటా వేసవి రాగానే ముఖ్యంగా గ్రామ ప్రాంతాలలో మంచి నీటి ఎద్దడి ఏర్పడటం మామూలైపోయింది ఈ ఏడు వర్షాభావం వల్ల దుర్భిక్షపరిస్థితులు ఏర్పడటం చేత, అనేక రాష్ట్రాలలో ఈ ఎద్దడి మరింత తీవ్రంగా ఉంది. ఆంధ్ర ప్రధాన మంత్రి శ్రీమతి గాంధి కొందరు రాష్ట్ర గవర్నర్లకు, లేఖ వ్రాస్తూ మధ్య ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, బీహార్ లో తన పర్యటనవల్ల, త్రాగునీటిఎద్దడి తీవ్రంగా ఉన్నట్లు తెలిసిందని ఈ ఎద్దడి నివారణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకొని మారుమూల గ్రామాలకుసైతం నీరు అందేట్లు చూడాలని హెచ్చరించడం జరిగింది.

ఉత్తరాది రాష్ట్రాల పరిస్థితి ఇది అయితే, మన రాష్ట్రంలో పరిస్థితికూడా ఇందుకు భిన్నంగా ఏమీలేదు ఈమధ్య మన రాష్ట్రం దుర్భిక్ష ప్రాంతాలలో పర్యటించిన కేంద్ర బృందం, ఇక్కడ త్రాగు నీటికి చాలా కటకటగా ఉన్నట్లు చెప్పింది ముఖ్యమంత్రి డా చెన్నారెడ్డి మొన్న జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఇదే విషయాన్ని ప్రస్తావించి, కొన్నిచోట్ల నీళ్ళు అమ్ముతున్నట్లు కూడా వార్తలు వస్తున్నమాట నిజమేనని, త్రాగు నీటికి ప్రజలు అవస్థ పడకుండా శక్తివంచన లేని విధంగా తోడ్పడతామని, ఇందుకు ఎంత ఖర్చయినా డబ్బు ఒక సమస్య కాబోదని హామీ ఇచ్చారు. త్రాగు నీటి కొరతవల్ల అవస్థ పడుతున్న జనానికి, ముఖ్యమంత్రి హామీ కొంత ఊరట కలిగించవచ్చు

అయితే, ప్రభుత్వం యీ పరిస్థితి ఉపశమనానికి వెంటనే ఏం చేస్తుంది, ఏం చేయాలి అన్నది గాక, వార్షికంగా తలఎత్తుతున్న ఈ సమస్యను గురించి, వేసవి వచ్చినప్పుడే ఎందుకు ఆలోచించాలి, ముందుగానే ఎందుకు జాగ్రత్త పడకూడదు అన్నది ప్రశ్న. వేసవిలో నీటి ఎద్దడి ఎక్కడెక్కడ తరచు ఏర్పడుతుందేదీ, దుర్భిక్ష పరిస్థితులలో అవి ఎంత తీవ్రంగా ఉండేదీ ముందే ఊహించడం ఏమంత కష్టమైన పనిగాదు రాష్ట్రంలో అన్ని గ్రామాలకు మంచి నీటి సౌకర్యం కలిగించాలన్నది ప్రభుత్వ విధానం. ఎంతో ప్రాధాన్యం ఇచ్చి ఈ కార్యక్రమాన్ని అమలు జరుపుతున్నట్లు కూడా చెబుతున్నారు రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ రాజారాం బడ్జెట్ ప్రసంగం చేస్తూ 79 80లో రాష్ట్రంలో 5650 గొట్టపు బావులు త్రవ్వించామని 80 - 81లో గ్రామీణ నీటి సరఫరా కార్యక్రమానికి 995 లక్షలు కేటాయించామని తెలియజేశారు. ఇంతవరకు జరిగిన కార్యక్రమం ప్రయోజనం ఏమిటో తెలియదుకాని గ్రామాలలో నీటి కొరత ఇప్పటికీ సమస్యగానే ఉండిపోయింది

అన్ని గ్రామాల సంగతిఏమైనా కనీసం వర్షపాతం తక్కువగా ఉండి తరచు నీటి ఎద్దడికి గురి అయ్యే గ్రామాలవిషయంలోనైనా గట్టి చర్యలు తీసుకొనడం అవసరమనిస్తోంది గొట్టపు బావుల త్రవ్వకంతో ఈ గ్రామాలకు ఎక్కువ ప్రాధాన్యమివ్వడం, వర్షాకాలంలో మిగులు నీటిని నిల్వ చేసేందుకు మంచినీటి దేరువులను ఏర్పాటు చేయడం, వీలైనచోట్ల నదులనుండి కాల్వలద్వారా నీరు సరఫరా చేసి, మంచి నీటి ఎద్దడి తట్టుకోగలందులకు జలాశయాలు ఏర్పాటు చేయడం అవసరం దుర్భిక్ష నివారణలో ముఖ్యాంశంగా పరిగణించి, ఆ నిధులను ఇందుకు తగినంత వినియోగించినట్లయితే, ఇటువంటి కార్యక్రమాన్ని అమలు జరపడం ఏమంత కష్టంకాదు ఏమైనా ఈ మంచినీటి కొరత నివారణ అన్నది దీర్ఘకాలిక పథకంద్వారా నివారణ అయితే తప్ప, ఆపదమొక్కులు లాగా, తాత్కాలిక చర్యలవల్ల ఏమీ లాభం ఉండదు.

ఆర్థికసమస్యల చెలరేగి జనం ఎదుర్కోగలరా? (లేఖలు)

2

దేశంలో ఉత్పత్తి అవుతున్న విద్యుచ్ఛక్తి విలువకంటె హెచ్చు విలువగల ధనం ఉండటం, వస్తువుల కొరత ఏర్పడటం, వాటి ధరలు పెరగడం, ద్రవ్య యోనాట్ [రూపాయి] విలువ పడిపోవడం, లంచం వల్ల ధరలు పెరగడం వంటి పరిస్థితులన్నీ ద్రవ్యోల్బణం కిందికే వస్తాయి. అభివృద్ధి కార్యక్రమాలకు నాణ్యత హెచ్చుగా ఖర్చు పెట్టడం వల్ల ధనం పెరిగి, ధనం మీద ఆశ, ధరలు పెరిగి, ద్రవ్యోల్బణం వస్తుందనే వాదన ఉన్నది. అల్పాభివృద్ధి దేశాల్లో కరువుగట్టిన ఆర్థిక వ్యవస్థను పురోగమింపచేయడానికి ధనాన్ని ఖర్చు చేయక తప్పదు. అయితే ఈ ధనంపని చేసి ఉత్పత్తిని అందించే లోపల చెలామణిలో ఉన్న ధనపు విలువకు సమానమైన వస్తువుల అందక ధరలు పెరిగి బీదలు ఇబ్బంది పడతారు. కనుక ఈ ఖర్చు వల్ల రావలసిన ఉత్పత్తి అనుకున్న కాలానికి మార్కెట్టుకు వచ్చేటట్లు చెయ్యాలి. త్వరగా ఉత్పత్తినిచ్చే ప్రాజెక్టుల మీదనే ఖర్చు చెయ్యాలి. పోతే పరిపాలకులు చేసే విలాసపు ఖర్చులు, వృధా ఖర్చులు తప్పకుండా ఆపి వేయబడవలసినవే. పోగా పారిశ్రామిక- శ్రామిక, పారిశ్రామిక- ప్రభుత్వ, ప్రభుత్వ—శ్రామిక తగాయదాలు రాకుండా చూస్తే పని ఆగిపోదు. అందువల్ల ఉత్పత్తి త్వరగా అందుతుంది. దేశంలో ఉత్పత్తి కుంటు పడేటట్లు వర్గ పోరాటాలు రెచ్చగొట్టేవారు ఉత్పత్తి పై దెబ్బ తీసి, ధరలు పెరగడానికి తోడ్పడి పేదలకు అపకారం చేస్తున్నారు.

ద్రవ్యోల్బణం

అంతేగాక ఉత్పత్తి పెరగకపోతే, పరిమితమైన లాభాలు చేకూరకపోతే, మూలధనం ఏర్పాటు, పెట్టుబడి పెరగక అవుద్యోగితను పెంచటానికి వీలుకాదు. ఆ సందర్భంలో పేదలు నిరుద్యోగం, దారిద్ర్యం వల్ల బాధ పడటం తప్పదు. కాబట్టి వర్గ పోరాటాలు రాకుండా చూడటము, ఉత్పత్తి పెరిగేటట్లు చేయడము, ఇందుకనుగుణమైన వేర్పును పరిపాలనా దక్షతను, ధైర్యాన్ని కార్యనిర్వహణను ప్రదర్శించడము అవసరము. ధనాన్ని అభివృద్ధి కార్యక్రమాలకు తగినంతగా ఖర్చు చేయకపోతే అభివృద్ధి, జాతీయాదాయపు పెరుగుదల, అవుద్యోగితి, అదాయపు పెరుగుదల, అవుద్యోగితి, పెరగకపోతే ఉత్పత్తి తగ్గి ధరలు పెరుగుతాయి. ఇవన్నీ ద్రవ్యోల్బణం వల్ల ఖర్చు చెయ్యాలి. కాని తగాయదాలలో ఉత్పత్తి నాశనం కకుండా చూడాలి. ఉత్పత్తిని పెంచే ఏర్పాటు చెయ్యాలి. ధరలను కంట్రోలు చెయ్యాలి. అసలే మందికి కొత్తగా ఉద్యోగాలు ఇవ్వాలి. అప్పుడే పేదరికం విసురుతున్న చాలెంజిని ఎదుర్కొని సమస్యను పరిష్కరించి విజయం పొందగలము. పేదలకు, శ్రామికులకు అన్యాయం జరగకుండా చేసేనే పని బాగా జరిగి, ఉత్పత్తి పెంపొంది, దేశం ఆర్థికంగా బాగుపడుతుంది.

కొన్ని సందర్భాలలో ప్రణాళికేతర ఖర్చులకు డబ్బు లేదని ప్రభుత్వం చెప్పడం సమంజసంగాలేదు. ఉదాహరణకు. ఇల్లు కట్టడం ప్రణాళిక ఖర్చుని. ఉన్న ఇల్లును మరమ్మతు చేయడం ప్రణాళికేతర ఖర్చని అనుకుందాము కొత్త ఇల్లును కట్టడానికి డబ్బు ఖర్చు చేయగల్గినవుడు పాడయిపోతున్న పాత ఇల్లును బాగు చేయడానికి డబ్బు లేదనడం సమంజసమా? పాత ఇల్లు పడిపోతే లాభం రాదుగదా? కష్టమే వస్తుందిగదా? ప్రజలో అసంతృప్తిని తొలగించి వస్తువులను అందించి, అసలు పాత వాటిని బాగు చేసి, కొత్త వాటిని ఉత్పత్తి చేసి, అందించి సంతృప్తిని ఏర్పర్చడం సమర్థనీయంకాదా? ఇందువల్ల పని యోగము, అవుద్యోగిత కూడా మెరుగు పడగలదని గ్రహించలేకపోవడము దురదృష్టమంటే తప్పా?

దేశంలో విద్యుచ్ఛక్తి, బొగ్గు, రైల్వే పరిశ్రమలు సరిగా పనిచేయకపోతే ఇంధనము ముడి పదార్థాలు అందక, వాటి అవసరమున్న పరిశ్రమలు పనిచేయడం తగ్గిపోయి అనేక రకాల నష్టము వాటిల్లుతుంది. ఉదా: బొగ్గు, విద్యుచ్ఛక్తి రవాణాలు సరిగాఅందకపోతే ఉక్కు, సిమెంటు అలా మియం అది పరిశ్రమలకు దెబ్బ తగులుతుంది. ఇందువల్ల గృహ నిర్మాణం, డామ్‌ల నిర్మాణం, ఇతర ప్రాజెక్టుల నిర్మాణం దెబ్బతింటుంది. కనుక విద్యుచ్ఛక్తి బొగ్గు, రైల్వే, పెట్రోలు పరిశ్రమలను దెబ్బతీసేవారు ఆర్థిక వ్యవస్థను ముందుకు కదలకుండా ఆపేవారే కాగలరు. వీటి అభివృద్ధి విషయంలోనికి ప్రారంభించుదు. కనుక వీటిని ఆగకుండా చూస్తే విషయాన్ని చేధించి ఆర్థిక పురోగతిని అన్నివిధాలా అందుకోడానికి త్రోవను సుగమం చేసినట్లే. రైల్వే రవాణా ఎంత ముఖ్యమో, రోడ్డు రవాణా కూడా అంతే ముఖ్యమని గ్రహించడం మంచిది. అలాగే ఆగ్రో ఇండస్ట్రీస్, రైల్వే, విద్యుచ్ఛక్తి, పెట్రోలు పరిశ్రమలకు లగకుండా చూడటంలో పాటు అహోరాత్రాలు ధరలు పెరగకుండా ఉండటం సాధ్య పూర్వకమయిన పారిశ్రామిక సంబంధాలు, వైద్య సౌకర్యం, త్రాగే నీరు సరిగా లభ్యం కావడం. పరిస్థితుల మెరుగుదలకు తోడ్పడగలవు.

మేనేజిమెంటు : వ్యవసాయం, పరిశ్రమలు, గనులు, రవాణా, బ్యాంకులు, విద్య మొదలైన వివిధ రంగాలు ఆర్థిక వ్యవస్థలో ఉన్నాయి. వీటన్నింటిని కూడా ఏకోన్ముఖంగా తగినట్లు నిర్వహిస్తేనే ఆర్థిక వ్యవస్థ లోటుల. లేకుండా అభివృద్ధి చెందుతుంది. వీటి చుక్కానులను పట్టుకు నడిపించే మేనేజర్లు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు తెలివి, సమర్థత, కార్యదీక్ష, సత్శీలము. సరిగా పనిచేసేవారుండాలి అందువలన తగినవారిని నియమించాలి. వారి సంఖ్యాబలం కంటే వారి గుణ విశిష్టత ముఖ్యము. నేడు దేశంలోని వివిధ ఆర్థిక రంగాలలో అంటగొండి తనము, అనీతి బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతము, కర్మలకు అన్యాయం చెయ్యడం కొట్టచప్పట్లు కనుపడుతున్నవి. బ్యాంకుల్లో ఉద్యోగ నియుక్తులలో ఇతర చోట్ల ఉద్యోగ నియుక్తులు కూడా అంచగొండితనం అన్యాయంతో నిండివున్నది. వీటి నుండి బయటకు పరపతి తగినట్లు అందడంలేదు. పబ్లిక్ రంగం పరిశ్రమలు నష్టంతో నడుస్తున్నాయ్ వ్యవసాయానికి పుష్కలంగా దేశమంతటా నీరు అందడానికి నీటిపారుదల పనులు, లివర్ గ్రిడ్ ముప్పయి సంవత్సరాల స్వాతంత్ర్యానంతరం కూడా పూర్తికాలేదు. మేధావులుచెప్పకుండా వ్రాయకుండా ఉండేటట్లు స్వాతంత్ర్యాన్ని హరించడానికి ప్రయత్నిస్తున్నారు. విద్యావంతుల్ని తమ అభిప్రాయాలు వ్యక్తం చేయకుండా ఆపితే వారి విద్యపై చేసిన పెట్టుబడంతా నష్టమై పోయినట్లే లెక్క. నియుక్తులు, కుల, రాజకీయ ప్రాతిపదికపై జరుగుతూ ఉండటమే గాక, అర్హులకు ప్రమోషనులు ఇవ్వకుండా అణచి వేస్తున్నారు. ఈ దుర్భర పరిస్థితుల్లో తగిన ఉద్యోగుల నియుక్తులు కానపుడు మేనేజిమెంటు తగినట్లెలా సాగుతుంది? ఈ లోటుపాట్లకు వివిధ ప్రభుత్వాలింతవరకు తొలగించకపోవడం విచారకరం కాదా? ఇక ముందైనా ఈ అవాంఛనీయ స్థితిని తొలగించడానికి ప్రభుత్వం దృష్టి చేయగలదా? మేధావుల్ని, ఉపాధ్యాయుల్ని, సాంకేతికాది ఛాన్సులను ఆగకుండా ప్రోత్సహించుట దేశం గుర్తించడం చేయకపోతే, అనుకుంటే ప్రాంతాలు ఫాసిస్టు దుస్థితి కలవాలనని చెబితే కాదగలదా? ప్రమోషనులు యివ్వడంలోనే గాక జీతాలు, వేతనాలు చెల్లించడంలోనూ ఇంక్రిమెంట్లు, కరువుభత్యము, బోనసు, వెస్టెడ్ మొదలైనవి చెల్లించటంలోను, వ్యక్తిగత పరామర్శలు సరిగ్గా చూడడంలోను వింబంధ, అన్యాయము, ఆలస్యము వలికి రాదని అందరూ తెలుసుకుని, సరిగ్గా అచరించడం అవసరం కాదంటారా? న్యాయం ఆలస్యం కావడం అన్యాయంతో సమానమే. ఆలస్యం అమృతం విషం అన్న మాట్రిని పరిపాలనలు గురి సే దేశానికి మేలుకదా!?

ఉన్న శక్తి పూర్తి ఉపయోగం: పరిశ్రమలు, నిర్యుత్కేంద్రాలు, విద్యాలయాలలో అవి పనిచేసి, ఉత్పత్తి చేసే శక్తులు ఒకో ప్రత్యేక బిందువు వరకు ఏర్పడి ఉంటయ్యి. వీటిని పోషించడానికి ఖర్చు జరుగుతూనే ఉంటుంది. కాని పూర్తిగా పనిచేసి ఉత్పత్తి చేయడానికి వాటిని ఉపయోగించకుండా కుంటి సాకులు చెప్పి, గుడ్డి ఆటంకాలు కల్పిస్తుంటారు. ఇందువల్ల రాగల ఉత్పత్తి కి, ఏర్పడగల అవుద్యోగితకు దెబ్బ తగులుతుంది. కనుక ఈ రంగాలలో పిప్పుల్ పెంచి, సామర్థ్యాన్ని ఉపయోగించడానికి తోడ్పడి పనిని ఉత్పత్తిని అధికం చేయడానికి దోహదం చేయాలి. ఇందుకు ప్రభుత్వం ఉత్తమ పరిపాలకులు, శ్రామికులు, మేధావులు తగిన చర్య తీసుకుని తమకు తామే గాక దేశ ఆర్థిక పురోగమనానికి తోడ్పడి దేశ సమస్యలు విసిరే చాలెంజిని ఎదుర్కొని విజయాన్ని సాధించగలరా? ప్రతి ఉద్యోగిని అతనికి తగిన స్థానంలో ఉంచడం, తగిన స్థానానికి ఎక్కనివ్వడం శక్తిసామర్థ్యాలు పూర్తిగా ఉపయోగపడే దేశం బాగుపడడానికి, ప్రజా సంక్షేమం వెల్లివిరియడానికి, రాజకీయ శాంతి, ఆర్థిక సంఘిక న్యాయాలు లభ్యం కాగలగడానికి తోడ్పడగలవని తెలుసుకుని అందుకు దోహదం చేయడం నాయకుల రాజకీయ లక్ష్యమాత్రం, దేశ తిరోగమనాన్ని ఆపడానికి తోడ్పడగలదంటే తెలివి ఉన్నవాళ్ళు ఎలా కాదంటారు?

(అయిపోయింది)

—డా. బి ఆర్. కె. రావు

లేఖలు

నిరుద్యోగులకు సహాయం

ఆర్యా! మా కొండేపూడి గ్రామ ప్రజల పక్షాన కోరి వ్రాయునది నాకు సాస్త్రేటీసు, స్టోర్లకు కిరోసిన్, చక్కెర, పంపిస్తున్నారు. కాని ఎన్నిసార్లు వస్తుందో ఎప్పుడు వస్తాయో కూడా తెలియదు. కరంటు సప్లయి సరిగా లేదు. ఇటు కిరోసిన్ సరిగా లభించటం లేదు ఏభై రైతులులేవు. 1000మంది గల మా గ్రామానికి 4 ట్రంటాలకు చక్కెర సరఫరా అవుతుంది. ఈప్రాంతాలు చక్కెర లక్కడ చక్కడ లభించుచున్నవి. కాబట్టి ఇటువంటి దురాగతాలను ప్రభుత్వమువారు దృష్టిలో పెట్టుకొని తగిన చర్య తీసుకోవలసిందిగా ప్రార్థించుచున్నాను

కనీసం ఈ స్టోర్స్ విషయంలో కొంతగా చదువుకున్న బీదవ్యక్తి కిపర్చాటు చేస్తే వాడికి నిరుద్యోగ సమస్య తీరుతుంది. ఇటు అందరిని సమానంగా చూసుకోగలడు. కడుపునిండిన దోహలకు గాస్తే సాధ్యమై వంతవరకు ప్రజలను పీడించడానికి చూస్తారు. ప్రజల యొక్క సేవ ప్రభుత్వము యొక్క ముఖ్య లక్ష్యం

కె సుబాత, 10 వ తరగతి, కొండేపూడి.

ఏది అసలైన అగ్నిసంస్కారం?

ఆర్యా, అగ్నిసంస్కారం సినిమా చూచి ఈ లేఖ వ్రాస్తున్నాను. దాంట్లో హీరోగారి చేత కోర్టులో చెప్పించిన మాటలు అర్థరహితంగా ఉన్నవి. కేవలం రిజర్వేషనులు మూలాన బ్రాహ్మణ కలస్టుడికి ఉద్యోగం రాలేదని వ్యక్తం చేశారు. ఇది బ్రాహ్మణులుచేసుకున్న పాపం మాత్రమే. ఆ పాపం మిటంటే, ఈ కులాలను సృష్టించి, వీరిని అస్పృశ్యులుగా చేయుటమే. మీరు తప్పుకున్న గోతిలో మీరే పడతున్నారన్నమాట. ఈ రోజుల్లో అగ్రకులాలవారి స్వార్థం కోసం, వారు ఈ షెడ్యూల్డు కులముల వారి కష్టం దోపిడీ చేసుకోవటం కోసం ఈ కులాలు సృష్టించి ఇప్పుడు బాధపడినా ప్రయోజనంలేదు.

షెడ్యూల్డు కులంవారికి కేవలం 14 శాతం రిజర్వేషనులు ఇస్తున్నారు. మిగతా 86 శాతం రిజర్వేషనులు ఉన్నాయి కదా! వాటిలో ద్యోగం సంపాదించవచ్చు కదా! 86 శాతంలో అగ్రకులాలవారు ఉద్యోగం సంపాదించడం ఎంత కష్టమో, 14 శాతం రిజర్వేషన్లలో షెడ్యూల్డు కులంవారు ఉద్యోగం సంపాదించడం అంతే కష్టం.

స్వాతంత్ర్యం వచ్చి 33 సం. అయినా, ఇంకా ఈ షెడ్యూల్డు కులములవారు, అగ్రజాతులవారి దోపిడీకి అత్యాచారాలకు గురి అవుతున్నారు. ఈ రిజర్వేషనులు తీసేస్తేరికి ఉద్యోగాలు రాకుండా, కేవలం వీరిని పశువుల కాపర్లుగానే ఉంచాలని వీరి ఉద్దేశం కాబోలు. అదే విధంగా ఈ రిజర్వేషన్లు మూలముగా అగ్రజాతుల వారికి ఉద్యోగాలు రావటం లేదని, చట్టంలోనే లోపం ఉందని ఎత్తి చూపించిన నిర్మాతగారు మరి ఈ రిజర్వేషనులు ఎంతవరకు సక్రమంగా అమలు జరుగుతున్నాయో చెప్పకపోవటం చాలా సిగ్గుచేటు.

పుణ్యం, పాపం ఎరుగని పసిబాలుడు దేవుడ్ని చూస్తే ఆ దేవుడామయలుబడిపోతే, దేవాలయాలలో వ్యభిచారం చేస్తే దేవుడు మాయలుపడిపోడా?

ఇటువంటి భావాలు గల అగ్నిసంస్కారం వల్ల ఉపయోగం పొందేది, పలుకుబడి గల ధనవంతులు మాత్రమే, కాని పేదవాడైన హరిజనుడు, పేదవాడైన బ్రాహ్మణుడూ ఏమి ప్రయోజనం పొందలేదు.

ఈ సినిమాలో చెప్పిన విధంగా గాక, అగ్రజాతులవారిలో పేదవారికి కూడా ప్రత్యేక రిజర్వేషనులు కావాలని పోరాటం సాగించటం చాలా మంచిది. ఇదే సరైన అగ్నిసంస్కారం అవుతుంది.

పి. బాబ్జీ, అంబేద్కర్‌నగర్, వన్నె చింతలపూడి, అమలాపురం తాలూకా.

పురిటి నొప్పులు

ఆర్యా, ఇటీవల వార్తాపత్రికలు అన్నిట విద్యుత్ కొరత, ఉత్పత్తి నిరసేత, ఫలానా గ్రేడ్, ధర్మల్ కేంద్రాల మూసివేత అనేవార్తలు కుప్పించివేస్తున్నాయి.

ఈ దుస్థితి ప్రతిపాదన స్థానం— నిర్మాణ దశలో ఉన్న రామగుండం ఆణు విద్యుత్ కేంద్రం— రాజాపూర్ మొదలగునాటికి వ్యాపింపకుండా ఉండాలని ఆశిద్దాం!

ఏ దేశపు ప్రగతైనా అది సాధించిన విద్యుత్ ఉత్పత్తిపై ఆధారపడి ఉంటుందని ప్రపంచ!

ఈ స్థితిలో పై పరిణామాలకు గురికాకతప్పదేమోనని? అని విద్యుత్ పరిశ్రమలోని అత్యున్నతబాధ్యతలైన వాళ్ళెవర్నయినా అడిగినా సాంకేతికలోపం, లనావృష్టికారణంగా రిజర్వాయర్లలోని నీటిమట్టం తగ్గడల, బొగ్గుసరఫరాలోని జాప్యం, నష్టపోయిన ఉత్పత్తి, వగైరాలంటూ వేదించకుండా చదవటం పరిపాటే!

ఒక తెలివిగల క్రైస్తవుడ్ని ఎందుకయా అన్నీ తెలిసుండీ పాపం చేస్తున్నావని అడిగితే, అల్పాదాముల నుంచి సంక్రమించింది అంతతేలిగ్గా వదులుతుందా? కాలంలో సాధించిన వాడి పాపాలు ఉంటుంది విద్యుత్ వ్యవస్థ యాజమాన్యపు పై ఉదాసీన, సంకుచిత చింతన!

అందుకు కారణం విధి నిర్వహణలోని నమ్మకయ లోపం. రాజకీయాలో అన్న ఏంటే అవినీతి, బంధుప్రీతి అన్నట్లు పరకూ వ్యాపించడం!

యాజమాన్యంలో సరి ఎ. ఏ. ఎస్. అధికారులు, సాంకేతిక ప్రావీణ్యాలు మిళ్ళ అగ్రగణ్యులంతా అగర్వాలాటి చోటు చేసుకుని విధి నిర్వహణపై కదపడని దెబ్బకొట్టారు!

ఉత్పత్తి—ఉత్పాదక శక్తి, పంపిణీ—నిరాటంకం అన్న పదిబట్టు పేరాల గురించి మాటలు ప్రస్తావిస్తూనే ఒకటే ఏర్పడింది! దీనికి పేరు కమీషన్ యూనిట్ లేదే ప్రజా నిధిరక్షణం!

సగటు బగం పడిపోయిన విద్యుత్ ఉత్పత్తి వ్యవస్థలకు [ఆహార—వ్యవసాయ] పంటల రంగాన్ని దెబ్బగొట్టింది. పారిశ్రామికరంగ స్థిరగతి పునాదులను కుదిపింది!

ఈ పరిస్థితినుంచి విద్యుత్ వ్యవస్థ మెరుగుగా ఎదుటపడాలంటే విధిగా విద్యుత్ పరిశ్రమలో వివిధ స్థాయిల్లో ఎంతో కాలం నుంచి పనిచేస్తూ విశిష్ట అనుభవం గడించిన కార్మికుల శారీరక—మానసిక బలాల విలువను పరిగణలోకి తీసుకుని వినియోగించుకోవడంలో ఫలప్రదం కావాలి యాజమాన్యం!

ఈ సౌజన్యతను దృష్టిలో ఉంచుకొనే యాజమాన్యాలలో కార్మికులకు భాగస్వామ్యం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం చాలా కాలంగా ఆలోచించడం పాక్షికంగా విజయవంతమవడం తెలియని సంగతి కాదు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ వ్యవస్థ కూడా వెంటనే యాజమాన్యంలో కార్మికులకు ప్రాతినిధ్యం ఇవ్వాలి! ఎప్పటికప్పుడు వ్యవస్థ పని తీరుపై బేరీజు అంచనా పద్ధతి చేపట్టాలి!

వ్యూహా రచన— ప్రణాళిక బద్ధంగా ప్రభుత్వము— యాజమాన్యము—కార్మిక రంగమూ అను ప్రధాన అంగాల నడుమ స్వయాలపై ఆధారపడి గమ్యాలను అధిగమించాలి!

ఉత్పత్తి [విద్యుత్] లక్ష్యాలను ప్రధానముగా దృష్టిలో ఉంచుకుని దిగుమతి చేసుకునే ప్రతి సాంకేతిక యంత్ర పరికరాల స్థాయి—సామర్థ్యాలను పరిశీలనకోసం తీసుకొనేటప్పుడు ఆ యంత్ర చోదకుని అభిప్రాయాన్ని మన్నించితీరాలి. ఇందులో ప్రతిష్ఠ—పట్టింపులకు ఎట్టి అవకాశం ఇవ్వరాదు!

అంతేగాక ప్రజలూ— ప్రజా ప్రతినిధులూ—విద్యుత్ వినియోగదారులు అనుభవశాలురు గనుక వారిమంచి విలువైన సలహాలను—సూచనలను ఆహ్వానించాలి, స్వీకరించాలి. వాటి ఆధ్యయనంపై వచ్చే అభిప్రాయాలు—అవసరాలను సమీక్షించడంలో ప్రత్యేక శ్రద్ధాసక్తులు యాజమాన్యం చూపాలి!

విద్యుత్ కొరత నుండి తేరుకోవడానికి తక్షణ మూలకంగానష్టపడుతున్న వ్యవసాయ పారిశ్రామికరంగాలు— తద్వారా విద్యుత్ వ్యవస్థ కోల్పోతున్న కోట్లాదిరూపాయల ఆదాయంజాతీయసమస్యగా తీసుకునిఆలోచించాల్సిందిగా—ఆందోళన జరిపాల్సిందిగా విద్యుత్ విస్తృతయత్నాలకోసక యావత్ ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నాను. మరీ ముఖ్యముగా వ్రిదేశాల నుండి గడిస్తున్న ప్రత్యక్ష అనుభవాలను మనదేశంలో అమలు జరిపి విద్యుత్ విప్లవం సాధించాలని విద్యుత్ వ్యవస్థ యాజమాన్యం [ఆంధ్రప్రదేశ్]లను కోరుకుంటున్నాను.

—కోట పాల్ దేవరాజు, కేంద్ర కార్యవర్గ సభ్యులు, విద్యుత్ కార్మిక సమాఖ్య, విజయవాడ.

అవకతవకలు

ఆర్యా, పే కమిషన్ సిఫార్సులు ఆధారంగా చేసికొని అన్ని రంగముల ఉద్యోగులకు 1.3.78 నుండి జీతములు పెంచుటకు రాష్ట్ర ప్రభుత్వం జి. ఒ. ఇచ్చినది. అందు ఉన్నతపాఠశాలల ప్రధానోపాధ్యాయుల డ్యూటీ అలవెన్సును రు. 25 నుండి రు. 50 లకు, రు. 40 నుండి రు. 75 లకు పెంచుతూ ది. 6.2.80 నుండి అర్థిక లాభము కలుగు నట్లు ఉత్తర్వు రిచ్చిరి. మిగిలిన అన్ని రంగములకు ఉద్యోగులకు 1.4.79 ని ప్రాతిపదికగా తీసుకొని, ఈ ప్రధానోపాధ్యాయుల విషయమున 1.1.80 ని ప్రాతిపదికగా తీసుకొనుట అర్యంత అర్థరహితము.

పే స్కేల్ నిర్ణయించునపుడు డ్యూటీ అలవెన్సు మీద వచ్చుకిరువు భత్యము [డి.ఎ.]ను మూలవేతనములోకలిపి చేయువున్నారు. అటువంటప్పుడు ప్రధానోపాధ్యాయుల పే స్కేల్స్‌పై డ్యూటీ అలవెన్సు మీద వచ్చు డి.ఎ. కూడా మూల వేతనములో కలిపి చేయుట సమంజసము.

అదనపు అర్హతలు కల వారికి అదనపు ఇంక్రిమెంట్లు ఇవ్వవలెనని కమిషన్ సిఫార్సు చేయగా రాష్ట్ర ప్రభుత్వము క్రొత్త పే స్కేల్సులో దానిని అమలు జరుపుట లేదు. ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఇంత వరకు అదనపు ఇంక్రిమెంట్లు లేకపోవుటలో న్యాయము. అన్ని రంగములవారికి ప్రధానోపాధ్యాయులకును అదనపు ఇంక్రిమెంట్లు సంజూరు చేసి పే కమిషన్ సిఫార్సులను అమలు పరచుటలో నున్న అవకతవకలు పరిష్కరించ వలసి సదిగా ప్రభుత్వమును కోరుచున్నాము.

వై. ఎస్. ప్రసాదరావు, హెడ్‌మాస్టరు, తూరుపు విప్పర్రు, [ప. గో.]

కలు సమస్య

ఆర్యా, నెల్లూరు జిల్లా రాపూరు తాలూకా బోడారి రేజిలో సుమారు 250 రాట్ల మెట్ట పేసు న్నారు కు నేసిన 250 రాట్ల చెట్టుకు గజ్జలవే బురారి ముద్రలేదు. కావున ప్రభుత్వమువారు దృష్టిపెట్టి సరిగా సర్వే పరిష్కరించు మర్యాదు.

పి. నేదిల్ల, టి. బాలకృష్ణారెడ్డి, బోడారి.

మనసినిమాలు

వాంప్ పాత్రలు గాయిరి కొనమా?

(బి. [illegible] ఎస్. [illegible] సినిమాచిన)

ఈ మధ్య కొంతమంది నటీమణులు 'వాంప్' పాత్రలు నటిస్తాం అంటున్నారు. గ్లామర్ పెంచుకుంటానికా?

ఎస్. సి. మనోహర్, సికింద్రాబాద్.

మా ఊరి సమస్య

ఆంధ్రప్రదేశ్ మా ఊరి సమస్య పంపినవారందరికీ ఒక నెల రోజులపాటు ఆంధ్రపత్రిక పంపుతాము. సౌకర్యాన్ని బట్టి విజయవాడ— హైదరాబాద్ ఎడిషన్‌లలోనో ఒకటి పంపగలము. ఈ సమస్య పోస్టుకార్డులపైన మాత్రమే వ్రాసి పంపవలెను.

గువ్వల చెరువు

మా ఊరి పంచాయతీ రేడియో సక్రమంగా పని చెయ్యడంలేదు.

ఎం. సూర్యనారాయణరెడ్డి, ఎ.ఎం., గువ్వలచెరువు, లక్కిరెడ్డిపల్లె తాలూకా, [కడప].

చింతలపేట

ఇక్కడ గ్రామపంచాయతీ కార్యాలయం లేదు.

పి. గంగాధర్, చింతలపేట, యూసఫ్ నగర్‌పోస్టు, వయా అయిలాపూర్, మెట పల్లి తాలూకా, [కరీంనగర్].

వాలిచర వారిపాళెం

కరెంటు పది సంవత్సరాల కిందటే వచ్చింది. వీధి దీపాలు వెలగటం లేదు.

విజయకుమార్ రెడ్డి, పాలిచర్లవారిపాలెం గూడూరు తాలూకా [నెల్లూరు].

—ం—

కొండపల్లిలో 23 ఇళ్లు దగ్ధం

పెద్దాపురం, మే 6 : ఇక్కడకుర్ కిలో మీటర్లలోగల కొండ్ర కోటలో మే 2 మధ్యాహ్నం 23 ఇండ్లు కాలిపోగా, రు. 1 లక్ష ఆస్తి నష్టం వా

భుట్టోకు మరణశిక్ష వ్యతిరేకించిన పాక్ సుప్రీంకోర్టు జడ్జిపై ఆరోపణలు

ఇస్లామాబాదు, మే 6: మాజీ ప్రధాన మంత్రి శ్రీ జుల్ఫీ ఆలీ భుట్టోకు మరణశిక్ష విధింపును వ్యతిరేకిస్తూ సైనా రిటీ తీర్పు ఇచ్చిన పాకిస్థాన్ సుప్రీం కోర్టు జడ్జి ఈ నెలలో క్రమశిక్షణ స్వయంకారాల ట్రిబ్యునల్ ముందు ఆరోపణలను ఎదుర్కొనవలసి వస్తుందని న్యాయవాది వర్గాల వారు తెలిపారు.

న్యాయమూర్తి శ్రీ నస్దర్ షాను మే 13 వ తేదీ వరకు సెలవు తీసుకోనవలసిందని పాకిస్థాన్ ప్రధాన న్యాయమూర్తి శ్రీ అన్వర్ ఉల్ హక్ ఆదేశించారని, ఏడుగురు న్యాయమూర్తులతో కూడిన అత్యున్నత ధర్మాసనం మొన్న ఆయనపై కేసును విచారిస్తుందని వారు వివరించారు.

ఈ ధర్మాసనం తీర్పు ఫలితంగా న్యాయమూర్తి శ్రీ నస్దర్ షా పదవీచ్యుతుడు కావచ్చు.

న్యాయమూర్తి శ్రీ నస్దర్ షా 1922లో పిన్మించినట్లు నమోదు అయిందనీ, అయితే ఆయనను ప్రాథమిక పాఠశాలలో చేర్చినప్పుడు తల్లిదండ్రులు ఆయన 1920 లో పుట్టినట్లు తెలిపారనీ దర్యాప్తులో వెల్లడి అయిందని న్యాయవాది వర్గాల వారు పేర్కొన్నారు.

న్యాయమూర్తి శ్రీ నస్దర్ షా లా స్కూలులో ప్రవేశించడానికి ఆయన ఇంటర్మీడియేట్ పరీక్షలో ఉత్తీర్ణుడైనట్లు దాఖలు ఏమీ కనిపించలేదన్నది ఆయన మీద చేయబడిన రెండవ ఆరోపణ.

శ్రీ నస్దర్ షా కరాచీలో బర్మా షెల్ ఆయిల్ కంపెనీలో స్టోర్ క్లర్క్‌గా పనిచేస్తున్నప్పుడు 1941లో అయనను బర్తరఫ్ చేసారని కూడా దర్యాప్తులో తేలింది. లక్రమ ప్రవర్తనకుగాను ఆయన ఉద్యోగం నుంచి తొలగింపబడినట్లు సూచనలు అందాయిగాని అందుకు సంబంధించిన రికార్డు మాత్రం కనిపించలేదు.

శ్రీ నస్దర్ షా ఏంజ్ ప్రిజ్ సందేహాస్పదమైనదని కూడా ఆరోపించబడింది. ఒక గిరిజన వివాదంలో శ్రీ నస్దర్ షా తండ్రిని నేరపూర్వక హత్య చేసాడనీ, అప్పుడు శ్రీ షా పసివాడనీ, ఆ కేసులో కోర్టు నిలాంటి చర్య ఏమీ కొనలేదనీ తెలుపబడింది.

జనరల్ జియావుల్ హక్ సైనిక ప్రభుత్వం చెల్లబాటును సవాలు చేస్తూ వచ్చిన పెండ్కు దరఖాస్తులను సుప్రీంకోర్టు కొద్ది నెలలలో విచారించనున్న దృష్ట్యా న్యాయమూర్తి శ్రీ నస్దర్ షాపై విచారణకు ప్రాముఖ్యం అధికమైంది.

పంజాబ్ ప్రధాన న్యాయమూర్తి మౌల్వీ ముష్తాక్ ఆందరఖాస్తులపై విచారణ జరుపుతారు. వాటిపై సుప్రీంకోర్టుకు అప్పీల్ దరఖాస్తు వెడుతుందని భావిస్తున్నారు.

లండన్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయంలో కాల్పులు. పేలుళ్ళు

లండన్, మే 6: ఇక్కడ ఇరాన్ రాయబార కార్యాలయం ముఖద్వారం నుంచి పోలీసులు నిన్నటిక మ్యరదేపాంగా ప్రత్యేక్ష సాక్షులక ం లగుపించిన దాన్ని స్వాధీనం చేసుకున్నారు.

ఆ శరీరాన్ని ఒక స్ట్రెచర్ పై పెలికి తీసుకుని వచ్చారని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు.

రాయబార కార్యాలయంలో నేటి మధ్యాహ్నం రెండు మూడు కాల్పులు జరిగిన ధ్వనులు వినపడినట్లు పోలీసులు తెలియజేసిన అనంతరం యీ సంఘటన జరిగింది.

పనుపువచ్చిని అంగీ ధరించి వున్న ఒక మనిషి శరీరాన్ని వల్లర్లు పోలీసులు పట్టుకొని బయటకు తెచ్చారు. స్ట్రెచర్ పై నుంచి ఒకచేయి క్రిందకు వ్రేలాడుతూ కనిపించింది. ఆ దృశ్యంచూచిన వారు ఆ మనిషి మృతి చెందినట్లు భావించారు.

సాయుధ పోలీసులు కార్లు, వ్యానుల వాటున నక్కి వుండటమో, లేక ద్వారాల వద్ద కీలక స్థానాలు ఆక్రమించటమో జరుగగా ఆ దేహాన్ని ప్రక్కనే వున్న ఒక భవనానికి తీసుకొని పోయారు. ఆ తర్వాత ఒక అంబులెన్స్‌లో దాన్ని తరలించారు.

స్ట్రెచర్ పై తీసుకుని పొబడిన మనిషి మరణించాడని పోలీసుల ప్రతినిధి ఒకరు ధృవీకరించారు.

రాయబార కార్యాలయంలోనుంచి మధ్యాహ్నం రెండు మూడు దఫాలు కాల్పులు వినపడిన దరిమిలా, సరో నూడు కాల్పులు సుమారు రాత్రి 10.30 గంటలకు [భారత కాలమానం] వినపడినట్లు ఆయన చెప్పారు. ఆ తర్వాత ఆ దేహం రాయబార కార్యాలయపు ముఖద్వారం నుంచి త్రోసి వేయబడింది.

"ఇట్టి పరిస్థితిని నివారించాలని మేము ఆశిస్తూ వచ్చాము. మంచిగా వ్యవహరించి హోమీ బందీలను విడుదల చేయవలసిందిగా వారిని నిర్బంధించి వుంచిన సాయుధులతో గట్టిగా వాదిస్తూ చెప్పాము' అని ఆ ప్రతినిధి పేర్కొన్నారు.

ఈ మనిషి దేహాన్ని తొలగించటం జరిగాక, రాయబార కార్యాలయం రెండవ పెద్ద పేలుళ్ళ వలన నేటి రాత్రి దద్దరిల్లి పోయింది. అదే సమయంలో ఇంకా మరి కొన్ని తుపాకీ కాల్పులు కూడా వినవచ్చాయి. దాన్ని బట్టి హోమీ బందీలను నిర్బంధించి వుంచిన సాయుధులు బయటికి పోవటానికి ప్రయత్నిస్తున్నట్లు అర్థం అయింది. దాని తరువాత కేకలూ మరిన్ని కాల్పులూ వినవచ్చాయి అని ప్రత్యక్ష సాక్షులు తెలియచేశారు.

రాయబార కార్యాలయంలోనుంచి కాల్పులు వినపడి, సొగలు బయటికి వ్యాపించాయి. రెండవ అంతస్థులోని కిటికీలో నుంచి ఒక హోమీ బందీ, రక్షణ పొందే ప్రయత్నంగా ఒక తెల్లని పత్రాన్ని వూపటం కనపడింది.

ఈ సమయంలోని గందరగోళంలో లోపల ఏం జరిగేదీ స్పష్టంగా అంతా చిక్కలేదు.

పోలీసులు చెట్లూ, వ్యానుల వాటున పాంచి వున్నారు. తుపాకీ కాల్పుల వలన పొగ సాయంత్రం రాయబార కార్యాలయం నుంచి బయటకు వ్యాపించింది.

సుమారు 10 నిమిషాలు కాల్పులు సాగాక, పేలుళ్ళు ప్రారంభం అయినాయి. ఆ తర్వాత అంతా చప్పబడి భవనంలో నుంచి నల్లని పొగ బయటకు రానారంభించింది. పోలీసులు భవనానికి దగ్గరగా వెళ్లారు. భవనానికి సుమారు ఆరడుగుల విగాటర్ దూరాన కొందరు ఇరానియన్లు అయితుల్లా భూమినికి అనుకూలంగా నినాదాలు చేశారు. భవనం మూడవ అంతస్థు కిటికీ నుంచి మంటలు బయటకు కనిపించాయి. సింహద్వారం నుంచి వ్యక్తులు బయటకు ఆదరాబాదరా వచ్చారు. కాల్పులు ఆగిన తర్వాత సుమారు 15 నిమిషాలకు, భవనం లోనుంచి ఆటోమాటిక్ కాల్పుల ఆయుధాలు అనేక సార్లు పేల్చటం జరిగిన ధ్వనులు వినవచ్చాయి.

భవనం వైపు పోలీసు హెలికాప్టర్ తిరుగాడింది. భవనం లోనుంచి మంటలు భగభగలాడాయి. ఎక్కగా వున్న ద్వారం నుంచి ఎనిమిది వ్యక్తులను స్ట్రెచర్ పై బయటకు తేవటం జరిగింది.

అధ్యాన్నంగా తయారైన దేశ ఆర్థిక పరిస్థితి

— ప్రణవ ముఖర్జీ వివరణ

కలకత్తా, మే 6: దేశ ఆర్థిక వ్యవస్థ చాలా అధ్వాన్నంగా వుందని, కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ ప్రణవ్ ముఖర్జీ నిన్న భారతీయ వాణిజ్య మండలి 54 వ వార్షిక సర్వసభ్య సమావేశం ప్రారంభిస్తూ మాట్లాడిన సందర్భంలో చెప్పారు. కడచిన ఏడాదినుంచి ఆర్థిక పరిస్థితి మరీ క్షీణించిందని, 1980-81కి, వాణిజ్య అవకాశాలు లుప్తపోట సూచనలు బట్టి లంచనా వేయగా ఏమీ బాగా లేవనీ, ఆయన పేర్కొన్నారు.

ఈ సంవత్సరం వాణిజ్యంలో లోటు హెచ్చుగా వుండగలదని పరిగణింపబడుతున్నదని తత్ఫలితంగా విదేశీ మారక ద్రవ్యపు నిల్వలు తగ్గటం కూడా సంభవించగలదని కేంద్ర మంత్రి అన్నారు.

వ్యవసాయోత్పత్తి అధికంగా దెబ్బతినడం, పారిశ్రామిక ఉత్పత్తి కూడా కుంటుపడింది. దేశంలో పలు ప్రాంతాల్లో ప్రతికూల వర్షపాతాలు దెబ్బతినటం వలన, ఉత్పత్తి, సిమెంటు మరుగు ప్రధానమైన పరిశ్రమలలో ఉత్పత్తి తగ్గిపోయింది. అయితే విద్యుచ్ఛక్తి, బొగ్గు, పెట్రోలు వర్తులు పెరిగినా వర్షపాతం దెబ్బతినడం వలన పరిస్థితి పరిపరి విధాల దారుణం అయింది.

దీనివలన దిగుమతులు చాలా ఖర్చుతో కూడుకొని పోయాయి. కడచిన సంవత్సరంలో ధరలు సుమారు 20 శాతం పెరిగింది. దిగుమతులు పెరుగుదల గత సంవత్సరాలలో [1973—74 నుంచి 76 -77 వరకు] విపరీతంగా తగ్గిపోయింది. సంవత్సరానికి 27 శాతం నుంచి 5 శాతం శాతం వరకు తగ్గింది. దిగుమతులు నిదానిస్తే 17 శాతం స్థాయి గత సంవత్సరం నుంచి పెరిగి సరాసరి పుంటాయి, అని ప్రణబ్ ముఖర్జీ దేశ ఆర్థిక క్లిష్ట స్థితిని అభివర్ణించారు.

క్రూడ్ పెట్రోలియం, తత్సంబంధమైన ఉత్పత్తులు ఖర్చు పెరగటం ప్రధాన కారణంగా దిగుమతుల వ్యయం పెరిగింది. లండుపోత వాణిజ్యలోటు 1977—78లో రు. 621 కోట్లు నుంచి, 78—79లో రు. 1085 కోట్లకు 79—80 లో రు. 2 [illegible] కూడుకొనింది.

పెట్రోలియం, చమురు, కందెన తైలాల దిగుమతి సుమారు 50 శాతం పెరుగు భయం ఉన్నాయి. పైగా నాటి దిగుమతులకు ఎగుమతులఆర్జనలకి 2 3వంతుచెల్లింపుతున్నదని ముఖర్జీ వివరించారు.

84-85 నాటికి రాష్ట్రమంతటా ఘనీకృత వీర్యం నిల్వలు

— పశుగణాభివృద్ధి డైరెక్టర్ వెలడి

తిరుపతి, మే 6 : రాష్ట్రంలోని మొత్తం 3300 కృత్రిమ గర్భోత్పత్తి కేంద్రాలలం 1984—85 నాటికి ఘనీకృత వీర్యం నిల్వ చేయబడుతుందని పశు గణాభివృద్ధి డైరెక్టర్ డాక్టర్ వి, నారాయణరావు వెల్లడించారు.

ప్రస్తుతం ఈ కేంద్రాలలో ద్రవ రూప వీర్యమే వినియోగింపబడుతోంది.

అదివారంనాడిక్కడ పత్రికా విలేకరులతో శ్రీ రావు మాట్లాడుతూ ఇందుకుసంబంధించిన కార్యక్రమం రూపొందించబడిందని, ఇందుకుకారు.320లక్షల లుఖర్చవుతుందనిచెప్పారు.

ఇప్పుడున్న విధానం [ద్రవ రూప వీర్యం] వల్ల వీర్యం 40 గంటల తరువాత సారహీన మవుతున్నదనీ, అందుచేత ఉత్పత్తి చేయబడిన వీర్యంలో 25 శాతమే వినియోగింపబడుతోందని ఆయన వివరించారు.

ఘనీకృత వీర్య విధానంలో వీర్యం సంవత్సరాల తరబడి నిల్వ చేయడానికి వీలుంటుందనీ వీర్యం వృధా పోదని ఆయన చెప్పారు.

ద్రవ నైట్రోజన్ కంటైనర్లద్వారా దేశంలో లభ్యం కావు గనుక ఈ కార్యక్రమంలో కీలక వారిగా ప్రవేశపెట్టబడుతుందని, ఈ కంటైనర్లను ఉచితంగా సరఫరా చేయడానికి స్విస్, ఆస్ట్రేలియా ప్రభుత్వాలు ముందుకు వచ్చాయని శ్రీ రావు వెల్లడించారు.

రాష్ట్రంలో ప్రతి ఏటా 4 లక్షల పశువులకు కృత్రిమ గర్భోత్పత్తి చేయబడుతుందని ఆయన చెప్పారు.

కృత్రిమ గర్భోత్పత్తి కార్యక్రమంలో చిత్తూరు జిల్లా గణనీయంగా విజయం సాధించిందని ఆయన ప్రకటించారు.

ఘనీకృత వీర్య విధానం వినియోగింపబడుతున్న దృష్ట్యా రాష్ట్రంలో వాలుగు గిత్తల కేంద్రాలు ఏర్పాటు చేసే యోచన ఉన్నట్లీ, ఈ కేంద్రాలలో కావలసిన ఘనీకృత వీర్యం తయారు చేయబడుతుందని డైరెక్టర్ తెలియజేశారు. గిత్తల కేంద్రాలు ప్రస్తుతం రెండున్నాయి. మరో రెంటిని ఏర్పాటు చేస్తారు. [స్వ.వి.]

రజకుల కోర్కెలు తీర్చకపోతే ఆమరణ నిరాహారదీక్ష

ఒంగోలు, మే 6 : రజకుల కనీసపుకోర్కెలు తీర్చకపోతే ఆంధ్రప్రదేశ్ రజక అభివృద్ధి సంస్థ అధ్యక్షులు డా. ఎం. అంజయ్య ఆమరణ నిరాహారదీక్ష చేయుటకు నిర్ణయం తీసుకున్నారు

ఆంధ్రప్రదేశ్ రజక అభివృద్ధిసంస్థ సీలుపువుదుదుపొని ప్రకాశం జిల్లా శాఖ ఒంగోలులోనుంచి బ్రహ్మాత్మరపెప్పి ప్రభావ పరిధిగా నిర్వహించి బాయింట్ కలెక్టరుకు కనీస కోర్కెలతో ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ ప్రదర్శనలో జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండి 200 మందికి పైగా కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా లో అధ్యక్షులు శ్రీ గురవరం పోలయ్య, కార్యదర్శి కుమ్మరి వెంకయ్య మరియూ జిల్లా కార్యవర్గ సభ్యులు నాయకత్వాన జరిగింది.

పొలంపల్లి వరిగిన ఉపాధిరంగ సభకు రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ పాలకపిటి వెంకటేశ్వర్లు అధ్యక్షులవహించారు. సభలో ఉపన్యసిస్తూ రాష్ట్ర అధ్యక్షులు డా. ఎం. అజయ్య ఆంధ్రప్రదేశ్ రజక మంత్రి డా. ఎం. చెన్నారెడ్డి, రాష్ట్ర మంత్రులు [illegible] కోర్కెల [illegible] ప్రకటించారని, చివరలో [illegible] రజకులు రాగలదని [illegible] ఉత్పత్తులు [illegible], రజకులు, కనీస కోర్కెలు తీర్చకపోతే తాను ఈ కోర్కెల సాధనకు ఆమరణనిరాహారదీక్ష వహించి అహుతి కాగలనని, అప్పటయినా ప్రభుత్వం కన్ను తెరిచి బీద రజకుల పట్ల దయవహించి కోర్కెలు ఆమోదించగలరేమోనని అన్నారు.

శ్రీ పూరుటూరి సుబ్బారావు వందన సమర్పణతో సభ ముగిసింది.

చిత్తూరు జిల్లా సమగ్ర అభివృద్ధికి 79లో రు. 2.35 కోట్ల వ్యయం

చిత్తూరు, మే 6 : దుర్భిక్ష ప్రాంత కార్యక్రమం సమగ్ర గ్రామీణ అభివృద్ధి కార్యక్రమం కింద చిత్తూరు జిల్లాలో గత ఏడాది 2 కోట్ల 35 లక్ష రూపాయలు ఖర్చు చేశారని ప్రాజెక్టు నిర్వాహకాధికారి డాక్టరు ఎస్. ప్రభాకరు తెలియజేశారు.

చిన్న నీటిపారుదల పనులకు ఎక్కువ మొత్తం ఖర్చు పెట్టబడిందనీ, అదనంగా 2760 హెక్టార్లకు నీటిపారుదల సౌకర్యం కల్పించబడిందనీ ఆయన చెప్పారు.

పశ్చిమ బెంగాల్‌లో అయిదు జిల్లాలలో తీవ్ర దుర్భిక్షం: సహాయ చర్యలు

కలకత్తా, మే 6 : పశ్చిమ బెంగాల్‌లో తీవ్ర అనావృష్టికి గురయిన అయిదు జిల్లాలలో సహాయ కార్యక్రమాలు యుద్ధ ప్రాతిపదికపై నిర్వహించవలసిందిగా అధికారులకు ఆదేశాలు యిచ్చారు.

పురులియా, బాంకూరా, చెర్పూం, మిద్నాపూర్, బుర్దువాన్ జిల్లాలలో 40 లక్ష మంది తీవ్ర అనావృష్టికి గురవుతున్నారు. నీటి కరువు ఏర్పడింది. గత రెండునెలలుగా వర్షాలులేవు.

అనావృష్టిని ఎదుర్కొనడానికి కార్యక్రమాన్ని రూపొందించే నిమిత్తం పై జిల్లాలజిల్లా మేజిస్ట్రేట్‌లసమావేశంఏర్పాటుచేశారు.

చిత్తూరు జిల్లా కాంగ్రెసు (ఐ) కమిటీ తాత్కాలిక కార్యవర్గం

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, మే 6 : చిత్తూరు జిల్లా కాంగ్రెసు కమిటీ [ఐ] తాత్కాలిక కార్యవర్గంగా ఈ క్రిందివారిని రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ [ఐ] అధ్యక్షుడు శ్రీ ఎం. ఎ. అజీజు నియమించారు. అధ్యక్షుడు : శ్రీ ఎం. ఎం. రత్నం, ఉపాధ్యక్షులు : శ్రీ రామచంద్ర నాయుడు, శ్రీ నస్. ఎ. జలీల్‌సాహెబ్, శ్రీ ఎ. పాపయ్యనాయుడు, శ్రీ ఎ. గోపాల్‌రెడ్డి, శ్రీ రాజరత్నంనాయుడు. ప్రధాన కార్యదర్శులు: శ్రీ టి. దొరస్వామి, శ్రీ ఎ. రంగరయ్య, ఎ. అమరనాథ్, శ్రీ ఎస్. ద్వారకానాథ్‌రెడ్డి, అర్థసైక్రెటరీ కార్యదర్శులు : శ్రీ ఆర్. నారాయణ స్వామి, శ్రీ ఇ.వి. గోపాలరాజు, కోశాధికారి : శ్రీ ఎస్. గోపాలరెడ్డి, సభ్యులు : సర్వశ్రీ వి. సుబ్రహ్మణ్యంనాయుడు, సి. దాస్, వెంగారెడ్డి, రెడ్డివారి, ఎ. రత్నం, వి. లక్ష్మి, దొరైస్వామి, జి. వెంకట నారాయణరెడ్డి, ఎ. మోహన్‌రెడ్డి, ఎస్. అమరనాథ రెడ్డి, ఏం. సైదులుగౌడ్, ఎస్. చంద్రబాబు నాయుడు, ఎ. శంకరరెడ్డి, కె. టి. సిద్దయ్య, ఎస్. పి. వెంకటేశ్వరచౌదరి, టి. ఆర్ముగం, [కాపు సభ్యులు,] శాసనసభ్యులు శ్రీమతి ఎస్. పి. సంతోషం, పార్లమెంటు సభ్యులు ఎస్. పి. వెంగళరాయనాయుడు, పి. సెంబలయ్య, పి. రాజగోపాల నాయుడు, మాజీ పార్లమెంటు సభ్యుడు పి. నరసింహారెడ్డి, జె.వి.సుబ్బి, కె. సంగీతరావు, ఎస్. తిమ్మారెడ్డి, ఎం. ఎస్. నారాయణ, పి. నారాయణస్వామి, పి. మునెయ్య, పి. మాధవరావు [మాజీ డి.సి.సి. అధ్యక్షుడు], బండిసిద్దయ్య.

సత్తుపల్లి మార్కెట్ యార్డులో త్వరలో కొత్త భవనాలు

సత్తుపల్లి, మే 6 : సత్తుపల్లి మార్కెట్ యార్డులో రు. 1.77 లక్షలతో కార్యాలయ భవనం, గోదాములు, శిక్షణా సమావేశాల జాబ్ నెలవాటి నిర్మించనున్నట్లు కార్యదర్శి శ్రీ పి. బ్రహ్మానందరావు తెలియచేశారు.

పేద సముదాయాల కోసం రెవిన్యూ శాఖ 25 ఎకరాల భూమిని కేటాయించిందని కూడా ఆయన చెప్పారు.

భవిష్యత్తులో యార్డు అభివృద్ధి కోసం వ్యవసాయ రీసైక్లింగ్ నిధి నుండి రు. 5 లక్షలు, కేంద్ర మార్కెట్ నిధి నుండి రు 1 లక్ష పొందినట్లు శ్రీ జనార్దనరావు చెప్పారు.

యార్డులో రైతుల సౌకర్యార్థం బ్రహ్మంబల్లి వద్దగల లఖివృద్ధి సంస్థ 88 వేల రూపాయలు విడుదల చేసినట్లు ఆయన చెప్పారు.

సత్తుపల్లి మార్కెట్ కమిటీ 1976లో ప్రారంభించబడినప్పటి నుండి ఇంత వరకు రు.2.12 లక్షల ఆదా చేయగలిగింది.

విజయనగరంలో 30 తులాల బంగారం పట్టివేత

విజయనగరం, మే6 :విజయనగరంలో ఏప్రిల్ చివరివారంలో దాదాపు30 వేల రూపాయల విలువైన 30 తులాల దొంగిలింపబడిన బంగారం పట్టుకోబడిందని పోలీసుసూపరింటెండెంట్ శ్రీ పి. వెంకయ్య ఇక్కడ జరిగిన పత్రికావిలేఖరుల సమావేశంలోతెలియజేశారు.

చీపురుపల్లిలో16 వేల రూపాయల విలువైన పంచలోహ విగ్రహాలను, బూదరాయవలసలో రు.7 వేల విలువైన బంగారుగాజులను, తోటపల్లిలో రు.37 వేల ఖరీదుచేసేబంగారు నగలను, రు 15 వేల నగదును పట్టుకున్నట్లు ఆయన చెప్పారు.

ఈ దొంతనాల కేసులలో నిందితులపై విచారణజరుగుతున్నదనిఎస్.పి. పేర్కొన్నారు. రాత్రివేళల్లో గస్తీ ఏర్పాట్లు పటిష్ఠంచేసి నేరస్తులు మకాంవేస్తారని భావించినచోట్లనిపోలీసు బృందాలను పంపడంవల్ల అపహరణ వస్తువులలభ్యమయ్యాయనిఆ యనచెప్పారు.

జిల్లా కేంద్రంలో ఇప్పుడున్న రెండు ప్లాటూన్ల పోలీసు బలగానికి తోడు మరో రెండు ప్లాటూన్ల బలగంఅవసరమని ఆయన అన్నారు.

పట్టణ శివారులోగల కొత్త అగ్రహారంలో 3 టవున్ పోలీస్ స్టేషన్, 1 టవున్ పోలీసు స్టేషన్లో కంట్రోలు రూంఏర్పాటు చేస్తే పోలీసులు ఇంకా సమర్థవంతంగా తమ విధులు నిర్వర్తించడానికి వీలుకలుగుతుందని శ్రీ శ్రీవెంకయ్య సూచించారు.

జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు దృఢంగా వ్యవహరిస్తారని ఆయన చెప్పారు.

డి. ఎస్. పి. శ్రీ ప్రసాద్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం. రామరాజు కూడా సమావేశంలో పాల్గొన్నారు. [స్వ. వి.]

పేదల అభ్యున్నతికోసం ఉద్యోగులు కృషి చేయాలి

— రెవిన్యూమంత్రి ఉద్బోధ

నెల్లూరు, మే 6 : బలహీనవర్గాల ప్రజల అభ్యున్నతికోసంమానవతాదృష్టితోఉద్యోగులు గట్టి కృషి చేయాలని రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి ఉద్బోధించారు.

మే డే నాడు ఇక్కడ ఏర్పాటు చేయబడిన ఆంధ్రప్రదేశ్ ప్రొబేరీ సబార్డినేట్ సర్వీసుల సంఘం జిల్లా మహాసభను రెవిన్యూ మంత్రి ప్రారంభిస్తూ, మహాసభను మే దినోత్సవం నాడు ప్రారంభిస్తున్నందుకు సంతోషిస్తున్నామన్నారు.

ప్రభుత్వ విధానాలను అమలు జరుపుతున్నందుకుజీతాలు తీసుకుంటున్నామనే భావనను ఉద్యోగులు విడనాడాలని, సమసమాజ నిర్మాణంకోసం వారు ఏకోన్ముఖంగా కృషి చేయాలని ఆయన ఉద్బోధించారు.

ఉద్యోగుల సమస్యలపరిష్కారంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉదారంగా వ్యవహరిస్తోందని, వేతన సవరణ నివేదిక రాకముందే ఎస్. జి.ఒ. ల కోర్కెలన్నింటిని ప్రభుత్వం ఆమోదించిందనీ శ్రీ జనార్దనరెడ్డి పేర్కొన్నారు.

10 సంవత్సరాల సర్వీసు కలవారినిటన్నత కేటగిరిలోకి పంపించాలని ఎ. పి. ఎస్. జి. ఒ. ల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. రామమూర్తి విజ్ఞప్తి చేశారు. సబ్ ప్రొబేరీ అధికారుల కేడర్‌ను అసిస్టెంట్ ప్రొబేరీ అధికారుల కేడర్ స్థాయికి పెంచాలని ఆయన కోరారు.

ఎస్. జి. ఒ. ల పని పరిస్థితులను మెరుగు చేయడానికి తన వంతుకుబడి వినియోగిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

మహాసభకు జిల్లా అధ్యక్షుడు శ్రీ ఎస్. శివరామదాస్ అధ్యక్షత వహించారు. ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ ఎస్. లక్ష్మయ్య తొలుత స్వాగతం పలికారు.

శ్రీ కె. వి. ఎస్. శర్మ వినతి పత్రాన్ని రెవిన్యూ మంత్రికి సమర్పించారు.

తాలూకాకు వుండవలసిన పంగులలో సబ్ ప్రొబేరీ చాలా ముఖ్యమైనదనీ, కొత్త తాలూకాలకు కూడా సబ్ ప్రొబేరీ నొకర్యం కల్పించాలనీ ఆ వినతి పత్రంలో పేర్కొనబడింది.

ఎం. పి. శ్రీ పి. సెంచలయ్య, డాక్టర్ బి. సుందరరామిరెడ్డి, శ్రీ పి. వి. శేషారెడ్డి [శాసన సభ్యులు] కూడా ప్రసంగించారు.

ఉద్యోగంకోసం విద్యకాదు

ఆంధ్రకేసరి నగర్‌లోని ఇంగ్లీషుమీడియం పాఠశాల విద్యానికేతన్ ద్వితీయ వార్షికోత్సవ సభలో మంత్రిఉపన్యసిస్తూ, ఉద్యోగంకోసం విద్య అనే అభిప్రాయాన్ని తొలగించవలసి ఉందన్నారు.

పాఠశాల కరస్పాండెంట్ శ్రీ కె. హరినారాయణరెడ్డి నివేదిక చదివారు.

శ్రీ నాగ భైరవ కోటేశ్వరరావు, శ్రీ పి. జనార్దనరావు [డి. ఇ. ఒ.] జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. వి. ప్రసాద్ మాట్లాడారు. [స్వ. వి.]

అమలాపురంలో సోమయాజులు, మంజు భార్గవిలకు సన్మానం

అమలాపురం, మే 6 : ఇక్కడ కళ్యాణ మండపం నిర్మాణ సహకారార్థం స్థానిక లక్ష్మీ సర్స్ క్లబ్‌వారు సినీతార కుమారి మంజు భార్గవి నృత్య ప్రదర్శన ఏర్పాటుచేశారు.

శంకరాభరణంలో అసమానంగా నటించిన శ్రీ జె. వి. సోమయాజులు, కుమారి మంజు భార్గవిలను ఈ సందర్భంగా సత్కరించారు.

క్లబ్ కార్యనిర్వాహక సభ్యుడు శ్రీ వి. వి. బి. ఆర్. భాను రేలంత స్వాగతం పలికారు.

కార్యక్రమానికి లయన్ [illegible] శ్రీ లయన్ సుందర్‌సింగ్ అధ్యక్షత వహించగా, ఉయ్యూరు కళాకారులు శ్రీ [illegible] నృత్యం అనుసరించాలని ఉద్బోధించారు.

అప్పాపేట్ జూనియర్ కళాశాల ట్రస్టీ చైర్మన్ శ్రీ [illegible], అయినవిల్లి శ్రీ సోమయాజులు, ప్రముఖ తబలిస్టు కుమారి సుందరి నృత్యాన్ని సాతత్య పద్ధతులలో సమర్థించారు.

డాక్టర్ వక్కలంక లక్ష్మీ మాలాపుల్లాయి పత్రం సమర్పించారు.

దారిద్ర్యం అలలపడిపున్నలనను శ్రీ పద్మనాభ లక్ష్మణ రమణీయ శీర్షంగా సంచాలిస్తూ శ్రీ సోమయాజులు శంకరాభరణం చిత్రం లోని ఆ పాటలు పాడి అలరించారు.

మోటారుసైకిల్ ప్రమాదంలో బాలుని మృతి

బందరు, మే 6 : ఏప్రిలు 24 సాయంత్రం బందరు, విజయవాడ రోడ్డులో గూడూరు సెంటరులో మోటారు సైకిల్, చివికోటి ఉదయ భాస్కరరావుని గుద్దకుండా వెళ్లిపోయిందని, స్పృహలేనిస్థితిలో ఈ 8 ఏండ్ల బాలుని ఆసుపత్రిలో చేర్చగా మరణించాడు. ఇప్పటివరకు ఆ మోటారు సైకిల్ నెంబరు తెలిసినా ఇంకా దొరకలేదని, తాలూకా ఇన్‌స్పెక్టరు శ్రీ వై. వెంకన్న దొర తెలిపారు.

లక్షపరిధి శ్రీ కె. విశ్వనాథ్‌ను కొయ్యారు.

సంగీతం ప్రధాన కథాంశంగాగల చిత్రాన్ని అదరించిన ఆంధ్ర ప్రేక్షకులకు కుమారి మంజు భార్గవి అభినందించారు.

సమ్మోట కుమారి మంజు భార్గవి నృత్య ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది.

కుమారి రత్న కూడా నృత్య ప్రదర్శనలో పాల్గొన్నారు.

క్లబ్ కార్యదర్శి శ్రీ ఎస్. సత్యమూర్తి వందన సమర్పణ చేశారు. [స్వ. వి.]

కానాడలో ఆర్టీసి బస్సు క్రిందపడి బాలుని దుర్మరణం

కానాడు, మే 6 : స్థానిక కాస్మోపాలిటన్ క్లబ్ ఎదుటలో ఆర్. టి. సి. బస్సు ఎం. వి. వి. సత్యనారాయణ అనే బాలుని మీద వెళ్లగా, అతడులక్షణితో చేర్చినతరువాత మరణించాడని పోలీసులుతెలియచేశారు.

డ్రైవర్ ఎం. నారాయణను అరెస్టు చేశారు.

3 టవున్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. శేషగిరిరావు దర్యాప్తు చేస్తున్నారు. [స్వ.వి.]

గ్రామీణ నీటి సరఫరాకు రు. 10 కోట్లు: కేంద్రానికి విజ్ఞప్తి

కర్నూలు, మే 6 : గ్రామీణ నీటి సరఫరా పథకాలకు దుర్భిక్ష ప్రాంతాలలో మంచినీటి వసతి కల్పనకు 10 కోట్ల రూపాయలు మంజూరుచేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని అభ్యర్థించిందని పంచాయతీరాజ్య శాఖ మంత్రి శ్రీ ఎం.బాగారెడ్డి తెలియజేశారు.

కర్నూలు, అనంతపురం, కడపజిల్లాలలో గ్రామీణ నీటి సరఫరా, పనికి ఆహార పథకం కార్యక్రమాలను గత శనివారం నాడిక్కడ మంత్రి సమీక్షించారు.

మంచినీటి సరఫరా కార్యక్రమం అమలు చేయడానికి ఉన్న ఆటంకాలన్నీ విధుల కొరత కాదనీ, సాంకేతిక నిపుణుల కొరత అనీ మంత్రి పేర్కొన్నారు.

ఐదు లక్షల ఉద్యోగాల పథకం జూపూడి విజ్ఞప్తి

గుంటూరు, మే 2 : "పదు లక్షల మందికి ఉద్యోగాల కల్పన" పథకం క్రింద 4879 మంది సెక్రెటరీలను ప్రభుత్వం నియమించి వారికి గ్రామీణ ప్రాంతాలలో పోలు అప్పజెప్పారని. వారికి 250 రూపాయలు నెల జీతం నిర్ణయించబడిందనీ,అయితే వారికి వేతనాల స్కేళ్లు కాని, నాల ఏ తరగతి ఉద్యోగులకు లభించే సౌకర్యాలు కాని జీతాలు, వేతన సంఘం నిర్ణయాల పరిధిలోనికి కూడా వారిని రమికొనక రాలేదని శాసనసభ్యుడు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ బుధవారంనాడు ఒక ప్రకటనలో విమర్శించారు. ప్రస్తుత వ్యవసాయ పరిస్థితుల దృష్ట్యా వారిని ఎస్. డి. సి.లతో సమానంగా చూసి ఆ సదుపాయాలు కలుగచేయవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మంచినీటి సమస్య

శ్రీకాకుళం, మే 6 : శ్రీకాకుళంలో మున్సిపల్ ఆరోగ్యాధికారుల గృహాలకు కలెక్టర్ శ్రీ బి. దాసం ప్రారంభోత్సవం చేశారు.

మున్సిపాలిటీలో పని చేస్తున్న సిబ్బంది మొత్తాన

ఆంధ్రప్రదేశ్ ప్రచురణకర్తల, పుస్తక విక్రేతల
5వ మహాసభ
కాకాని సిల్క్ హౌస్, గాంధీనగరం, విజయవాడ–3.
11-5-80వ తేది ఆదివారం
పుస్తక విక్రేతలూ, ప్రచురణకర్తలూ అందరూ పాల్గొనగోర్తాము.
ది పబ్లిషర్ & బుక్‌సెల్లర్స్ అసోసియేషన్ ఆఫ్
ఆంధ్రప్రదేశ్ (రిజిస్టర్డ్) – విజయవాడ–520 002.

శ్రీ అన్నపూర్ణా విశ్వేశ్వరస్వామివారి దేవాలయ
ప్రతిష్ఠా మహోత్సవ ఆహ్వానము
విజయవాడ తాలూకా ఎనికేపాడు గ్రామంలో తేది 7-5-80వ బుధవారం ఉదయం 7-06 నిలు శ్రీ పుష్పగిరి శారదా పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ జగద్గురు అభినవ విద్యారణ్య నృసింహ భారతీమహాస్వామివారిఆధ్వర్యమున గ్రామస్థులచే నిర్మించబడిన శ్రీ అన్నపూర్ణావిశ్వేశ్వరస్వామివారి ఆలయ ప్రతిష్ఠ జరుగును.
ఇట్లు, ఎనికేపాడు భక్త బృందము.



నేడే మా 15 వ షోరూమ్ ప్రారంభం!
శ్రీ ఆభరణములే అందము
గాంధీ విగ్రహంవద్ద, సర్వరాయపేట
*
సమయం: ఉదయం గం. 10-04 నిమిషములకు

సింగర్
మీకు అందజేస్తోంది
3 బ్రహ్మాండమైన సదుపాయాలు
ఇప్పుడే సింగర్ వారి మెరిట్ సూయింగ్ మెషీన్ కొనండి. ఆకర్షణీయమైన ఈ బహుమతులను అందుకోండి.
ముందు తక్కువ చెల్లించే వీలు
వడ్డీ లేదు
(మిగిలిన సొమ్ము 120 రోజులలోగా చెల్లించినట్లయితే)
ఉచిత కానుక
(సగము చెల్లించి కొన్నట్లయితే)
సింగర్ వారి మెరిట్ సూయింగ్ మెషీన్
కొనడానికి ఇంతకన్న మించిన కారణం లేదు.


శ్రీ నెహ్రూతో మార్షల్ టిటో

క్రీడా రంగం:

విశాఖ ఫుట్‌బాల్ ఫైనల్స్‌లో ఈశాన్య రైల్వే జట్టు

విశాఖపట్నం, మే 6: ఇక్కడ జరుగుతున్న విశాఖ ట్రోఫీ ఫుట్‌బాల్ పోటీలలో కలకత్తా ఈశాన్య రైల్వే జట్టు నిన్న పాయరు కాలం జమాల్‌పూర్ తూర్పు రైల్వే ఎక్స్‌ప్రెస్ జట్టును 6—2 గోలులతో వోడించి ఫైనల్స్‌కు చేరుకున్నది.

నిన్న జరిగిన సెమీఫైనల్స్ రెండవ విజేత పోటీలో కలకత్తా జట్టు జమాల్‌పూర్ జట్టును 3—1 గోలులతో గెలిచింది.

అంతకుముందు జరిగిన మొదటి విజేత పోటీలో కలకత్తా జట్టు 3—1 గోలులతో గెలిచింది.

మోహన్ బగన్‌కు డ్రా

కలకత్తా, మే 6: వాల్డన్ ఫెడరేషన్ కప్ ఫుట్‌బాల్ పోటీలో మొదటి విజేత సెమీ ఫైనల్స్‌లో మోహన్‌బగన్, మహమ్మడన్ స్పోర్టింగ్ జట్లు 1—1 స్కోరులో నిన్న డ్రా అయినాయి. మహమ్మడన్ జట్టులోని ఆస్టర్ ఆట ప్రారంభమయిన తర్వాత 85 వ నిమిషంలో గోలు చేశాడు. దానితో స్కోరు 1—0 అయింది. మోహన్ బగన్ జట్టులోని గౌతమ్ సర్కార్ ఆట ఇరవయ్యవ నెంబర్లో ముగిసిన్నందనగా గోలు చేయడంతో స్కోరు సమం అయి ఆ జట్టు పరువు నిలబడింది.

ఈ రెండు జట్లు మధ్య లీగుమీద తేల్చే రెండవ విజేత సెమీ ఫైనల్స్ పోటీ మే 7 న జరుగుతుంది.

ఆసియా టి. టి. పోటీలకు జపాన్ జట్టు

కలకత్తా, మే 6: మే 10 నుంచి ఇక్కడ జరగబోయే ఆసియా టేబుల్ టెన్నిస్ పోటీలకు జపాన్ 20 మంది సభ్యులతో కూడిన ఒక బృందాన్ని పంపిస్తోంది.

ఎందరో జపాన్ అగ్రశ్రేణి ఆటగాళ్ళు పాల్గొంటున్నారు కాబట్టి ఈ బృందంలో లేక పోవడం విశేషం.

ఫుట్‌బాల్ అభిమానుల కొట్లాట

కలకత్తా, మే 6: ఇక్కడి వాండరర్స్ స్టేడియంలో మోహన్‌బగన్, మహమ్మడన్ స్పోర్టింగ్ జట్ల మధ్య జరిగిన సెమీ ఫైనల్స్ జరుగుతున్నప్పుడు రెండు వర్గాల అభిమానులు బాహాబాహీ దిగడంతో కనీసం 13 మంది గాయపడ్డారు. పోలీసు గోలీలు జరిగాయి. పరిస్థితి విషమంగా వుంది. అందువల్ల పర్యవసానం ప్రకారం 20 మందిని పోలీసు కస్టడీలోకి తీసుకున్నారు. పోలీసు బందోబస్తు వెంటనే స్టాండులలోకి వెళ్ళి ఆటను చూడడం ప్రారంభించారు. 32 మందిని అరెస్టు చేశారు.

ఆ తర్వాత ఒక జట్టు లీడరు పోలీసులతో మాట్లాడి ఆటగాళ్ళు మైదానం వదిలి వెళ్ళిపోయారు. ఆటగాళ్ళు వెళ్ళిపోయారు. దాదాపు వేలాది మంది ప్రేక్షకులు ఆటను చూడకుండానే వెళ్ళిపోయారు. ఆటగాళ్ళు గాయపడడం జరిగింది. మళ్ళీ పోలీసులు రంగంలో ప్రవేశించి లాఠీలను, బాష్పవాయువును గోలాను ప్రయోగించారు.

—:o:—

పాకిస్తాన్‌లో రాజకీయ నాయకుల అరెస్టులు

ఇస్లామాబాద్, మే 6: పదవీ విరమణ చేసిన ఎయిర్ మార్షల్ అస్గర్ ఖాన్‌కు చెందిన డెమొక్రటిక్ ఫ్రీడమ్ పార్టీకి చెందిన 4 గురు జాతీయస్థాయి అధికారులను పాకిస్తానీ పోలీసులు అరెస్టు చేశారు.

పాకిస్తాన్ సైనిక శాసనం అధికారి జనరల్ మహ్మద్ జియా ఉల్‌హక్, రాజకీయ కార్యకలాపాలపై విధించిన నిషేధాన్ని ఉల్లంఘించినందుకు వీరికి జైలు శిక్ష విధించబడుతుంది.

అరెస్టయిన వారు జైలు శిక్ష పొంది గతనెలలో విడుదలయిన ఎయిర్ మార్షల్ అస్గర్ ఖాన్ ప్రకారం ప్రారంభించారు.

—:o:—

ప్రధాని గుజరాత్ పర్యటన రద్దు

అహ్మదాబాద్, మే 6: యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో అంత్యక్రియలలో పాల్గొనడానికి వెడుతున్నందున, మే 9 న గుజరాత్‌లో జరుగవలసిన పుష్ప వర్షకుల ప్రచార పర్యటన కార్యక్రమాన్ని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ రద్దుచేస్తున్నారు.

యుగోస్లావియాపై రష్యా ప్రభావం

(1 వ పేజీ తరువాయి)

పాశ్చాత్య దేశాల నాయకులు ఆందోళనపడుతున్నారు. యుగోస్లావియా సమస్యలు, కల్యాణ్ సిద్ధాంత పాయకులు కిరుకుకి ముప్పుతో ప్రకటించగలరని భావించబడుతోంది. అమెరికా, పశ్చిమ మధ్య పోటీ విజయ దేశాలు ఉండాల్సిన భాగస్వామ్యం యుగోస్లావియా నాయకులు దీనిపట్ల స్పష్టమైన సందేశాన్ని పంపారు.

వివిధ దేశాల నాయకులు: బెల్‌గ్రేడ్ పిస్తున్నందున ఈ సంక్షోభంలో ఇరాన్ అధ్యక్షుడు సాన్ సమస్యలపై చర్చించగలరని తెలుస్తోంది.

అఫ్ఘానిస్తాన్ రష్యా దురాక్రమణను ఖండిస్తూ టిటో అనేక దేశాల అధినేతలు ఇతరులు ప్రకటనలను పరిశీలకులు ఇస్తున్నారు.

ఇదిలా ఉండగా రష్యా, యుగోస్లావియా మధ్య స్నేహ సంబంధాలు మరింతగా అభివృద్ధి చెందాలని కాంక్షిస్తూ సోవియట్ నాయకులు యుగోస్లావియా నాయకులకు ప్రత్యేకంగా సందేశం పంపారు.

బందీల విముక్తి

(1 వ పేజీ తరువాయి)

ర్బంలో నిర్మించిన పెద్ద భవనం. ఇది నిన్న జరిగిన సంఘటన తర్వాత శిథిలాలయింగా మారిపోయింది.

పోలీసులు, బ్రిటిష్ విమాన దళ ప్రత్యేక దళ అధికారులు ఈ రాయబార కార్యాలయంపై దాడి చేశారు. ఈ దాడి ఫలితంగా ఇరానియన్, బ్రిటిష్ బందీలు మొత్తం 19 మందిని సురక్షితంగా బయటపడ్డారు.

రాయబార కార్యాలయాన్ని పదిమంది సాయుధులు స్వాధీనపరుచుకున్నారు. ఇద్దరు బందీలను కాల్చివేసి, వారిలో ఒకరి శవాన్ని దేహాన్ని బయటకు విసిరి వేశారు. ఈ దారుణ హత్యకాండ జరిగిన వెంటనే రాయబార కార్యాలయంపై పెద్దఎత్తున దాడిచేసి బందీలను విడిపించడానికి పోలీసు శాఖ ప్రభుత్వం అనుమతి అభించింది.

సుమారుగా జరుపబడిన బందీలు 19 మందిలో 14 మంది పురుషులు, ఆరుగురు స్త్రీలు పురుషులు.

బ్రిటిష్ పోలీసులు దాడిచేయడానికి ముందు ఒక ముస్లిం ఇమామ్‌ను లోపలకు పంపి, రెజిలేషనుద్వారా సాయుధ దుండగులకు నచ్చజెప్పి చేయించారు. కాని దుండగులు ఇంకా రాలేదని చెప్పారట.

భయంకరమైన ఎలాంటి ఎత్తుకడలేకుండా ఆరుగురు వ్యక్తులు రాయబార కార్యాలయం ఎదుటనున్న ద్వారంగుండా తీసుకు వస్తున్న సమయంలో పోలీసులు, ప్రత్యేక కమాండోలు రాయబార కార్యాలయంలో ఆకస్మికంగా చొరబడ్డారు. వెంటనే రెండు పెద్ద పేలుళ్ళు వినిపించాయి. ఆ వెంటనే తుపాకీ కాల్పులు వినిపించాయి. బ్రిటిష్ కమాండోలు రాయబార కార్యాలయం వెనుకటి అంతస్తులోనికి కిటికీలగుండా బాంబులు విసిరారు.

రాయబార కార్యాలయం మంటలతోనిండి పోయింది. బందీలలో ఒకరు ఒక కిటికీ వద్దకు వచ్చి తెల్లని కాగితం వూపుతూ చూపించారు. వెంటనే కమాండోలు భవనంలోకి చొరబడ్డారు. కొద్దిక్షణాలలోనే బందీలు పొగల మధ్యనుంచి పరుగులో బయటకు రావడాన్ని టి. వి. పోటో గ్రాఫర్లు చూశారు. తుపాకి కాల్పులు సుమారు అరగంటసేపు వినిపించాయి. పోలీసు హెలికాప్టర్ భవనంపై గా చుట్టూ విహరించింది. అగ్నిమాపక దళం రంగంలోకి దిగి మంటలు అదుపులోకి తెచ్చింది.

హర్యానాలో మందుల ఫ్యాక్టరీవద్ద

కార్మికులపై కాల్పుల వార్త విభిన్నవాదాలు

గుర్గాం, మే 6: ఇటీవ ఉన్న ఇండియన్ డ్రగ్, ఫార్మా సూటికల్స్ ఫ్యాక్టరీ వద్దకు రంగ సంస్థ కార్మికులపై పోలీసులు కాల్పులు, లాఠీఛార్జీ జరిపారనే విషయాన్ని పోలీసు అధికారులు నిరాకరించారు.

అయితే ఒకరోజు సంఘ ప్రతినిధి ఒకరు ధర్నాలో ఉన్న కార్మికులపై పోలీసులు జరిపిన చర్యల్లో కనీసం 6గురు గాయపడ్డారని, కనీసం నల్గురిని ఆస్పత్రికి పంపవలసి ఉందని, మహిళా కార్మికులను పంపివేయడంతో పోలీసులు చేలుచేసుకున్నారని ఆరోపించారు.

గుర్గాం పోలీసు అధికారులు విలేకర్లు వచ్చినప్పుడు, ఎలాంటి పోలీసు చర్య జరగలేదని, మీ ఇష్టం వచ్చినట్లుగా వీరు వార్తలు అమరోపచ్చునిఅన్నారు. సెక్యూరిటీ గార్డు ఉద్యోగంలోని ఒక్కరోజు ఉద్యోగంలో తొలగించడంతో విరసనగా కార్మికుల ప్రధాన ద్వారంవద్ద బైటాయింపు చేయడంతో గొడవ ఆరంభమయింది. కార్మికులు ఫ్యాక్టరీ లక్ష్యాలను లోనికి పోనివ్వక పోవడంతో పోలీసులు రంగప్రవేశం చేశారు.

పోలీసులు లాఠీఛార్జీలు చేసినట్లు ప్రదేశాలు చేరగాని కాల్పులు జరిపలేదని ఫ్యాక్టరీ అధికారి ఉపన్యాసాలు.

[illegible] కార్మికుల కాల్పులు ఎదురయినట్లు పి. [illegible] పోలీసులు [illegible] కార్మిక సంఘ కార్యదర్శి [illegible] అన్నారు.

ప్రస్తుతం ఫ్యాక్టరీ అధ్యక్షుడు డాక్టర్ ఎం. కె. బాల్ స్వయంగా ఆస్పత్రిలో చేర్చబడి పబ్లిక్ కిలేషన్స్‌నుచూసుకున్నారు.

28 సెప్టెంబరు గాయాలు [illegible] మంది తాత్కాలిక ఉద్యోగులు [illegible] కార్మిక సంఘ కార్యదర్శి [illegible] అన్నారు. [illegible] 80 [illegible] మాత్రమే [illegible] ఉన్నారు.

మధ్యప్రదేశ్‌లో వివిధ పార్టీల జాబితాలలో గందరగోళం

భోపాల్, మే 6: మొత్తం రాజకీయ పార్టీల అభ్యర్థుల జాబితాలలో చివరి నిమిషంలో చేసిన మార్పులవల్ల మధ్యప్రదేశ్‌లో మొత్తంమీద అభ్యర్థులలోనూ తెలియకుండా గందరగోళం నెలకొంది.

[illegible] అభ్యర్థులను [illegible] గుర్తులతో [illegible] జరిగేటట్లు చూడడానికి [illegible] చర్యలు ప్రారంభించారు.

[illegible] పోలీసులు [illegible] అధికారులు [illegible] ఎన్నికల [illegible] ఎన్నికల [illegible] 32 మందిని అరెస్టు చేశారు.

[illegible] కూడా పరిస్థితి గందరగోళంగా వుంది. [illegible] పరకు శ్రీ దిగ్విజయ్ సింగ్ నాయకత్వం చేసిన అధికార గుర్తులు అందుకున్నారు. [illegible] శ్రీ పురుషోత్తమ్ [illegible] సంస్థలు [illegible] ఆదేశించారు. [illegible]

[illegible] అభ్యర్థులు [illegible] పార్టీ అధ్యక్షులు [illegible] ఎన్నికల [illegible] ఎన్నికల [illegible] 80 [illegible] మాత్రమే [illegible] ఉన్నారు.

మే 9 విడుదల! ఉదయం ఆటతో
కామెడీలో కొత్త విప్లవం! విప్లవంలో సరికొత్త కామెడీ!!
శ్రీధరరతిప్రాంతక్
అదృష్టవంతుడు
ఈస్మ్మన్ కలుపు
నిర్మాత: అడుసుమిల్లి లక్ష్మీకుమార్ B.E. దర్శకత్వం: జి.వి. శేఖర్
DIMPLE సంగీతం: చక్రవర్తి DESIGNERS
ఇదివరలో విజయవాడ—సైహింద్ థియేటర్ [వి.సి.] లో ఉదయం 10 గంటలనుండి 11 గంటవరకు ఆడినట్లు ఒకేగా గమనించ.

నవతా అర్పు
ఓయింటిబాగోతం
నిర్మాత యన్.కృష్ణంరాజు. దర్శకత్వం దేవదాస్ కనకాల్
రాగ స్వేచ్ఛల రసమయ రూపకల్పన
సంగీత సాహిత్యాల సమరసనాధన
మే 9 విడుదల! ఉదయం ఆటతో
అన్నపూర్ణ ANNAPURNA

"నిలకమ్మగూటిలో సోటుందిరో సోటుందిరో దాని అలకాపులకా నాకు తెలిసిందిరో"
తప్పక చూడండి!
శ్రీవెంకటేశ్వరా మూవీస్ వారి
ఆటగాడు
నిర్మాత జి.రాజేంద్రప్రసాద్ దర్శకత్వం తాతినేని రామారావు
SREE PUBS
లక్ష్మీపుత్ర శ్రీలక్ష్మీపుత్ర

పెండ్లి ముందు పెండ్లి తరువాత సంభవించే నపుంసకత్వ శక్తి, దూలత యవ్వనం పొందించే.
Dr. Z. H. Roy (Govt. Regd)
Dr. B.H.HanumanthaRao, (Govt. Regd)
ఆసియా క్లినిక్
విజయవాడ, విజయవాడ-2
బ్రాంచి: కృష్ణలా కేనెవ్వ, కడప-1



సంస్మరణ
[illegible]
పి. వి. కొల్లు వెంకటేశ్వరరావు
[illegible]
పి. 7-3-1930
మరణం: 7-5-1979
[illegible]